అశోకా శాండల్ పౌడర్ - ఫేస్ - టాల్కం
అల్బర్ట్స్ - పౌడర్సు వల్ల పొందగలుగు
బహిర్గత మొనరించును. దేహ వ్యాధులను
నివారించును.
విజయా కెమికల్సు
పేటి
మద్రాసు-7

ఆంధ్రపత్రిక

Regd No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 50 • సంచిక 209

శనివారం 2-11-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పేజీలు 7 నయాపైసలు

కంజి
కృష్ణవరం
పెంగుపూడి
వెనారస్
పట్టు చీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్స్ గవర్నమెంటు ఆమోదించబడినవి

దక్షిణరాష్ట్రాల ఉమ్మడి విద్యుచ్ఛక్తి 'గ్రిడ్' ఏర్పాటుకు దేశవ్యవహారాల మంత్రి శ్రీ నందా బెంగుళూరులో 28-న ప్రారంభోత్సవం జరిపారు.

రాజరికం స్థానే అధ్యక్ష రాజ్యాంగం

బ్రిటన్‌లో ఏర్పడుతుందని హెరాల్డ్ విల్సన్ జోస్యం

లండన్, నవంబర్ 1 : బ్రిటన్ అధ్యక్షునికి సర్వాధికారాలిచ్చే ప్రభుత్వం వైపుకి దారితీస్తున్నదని కార్మికపక్ష నాయకుడు శ్రీ హెరాల్డ్ విల్సన్ నేటిరాత్రి వ్యాఖ్యానించారు.

బి. బి. సి. కార్యక్రమంలో రేడియోగోష్ఠి వల్పుతూ వారు కెనడా పార్లమెంటుకు కొంత కాలంక్రితం పట్టినదుర్గతే ఇప్పుడు బ్రిటిష్ ప్రభుత్వానికి పట్టిందని, ఒకే వ్యక్తి ప్రభుత్వం చాలారోజులుగా అధికారంలో వున్నందున ప్రభుత్వానికి కొద్దిగా తలబిరుసెక్కి పార్లమెంటును నిర్లక్ష్యంచేస్తున్నదనీ, పార్లమెంటుకు విషయాలను నివేదించటం మానివేసిందనీ ఇది పార్లమెంటు నిర్వహణపై దెబ్బ తీస్తుందనీ తెల్పారు.

ఒకవిధంగా చెప్పుకోవాలంటే బ్రిటన్ అధ్యక్షునికి సర్వాధికారాలిచ్చే ప్రభుత్వంవైపుకు దారి తీస్తున్నదని వారన్నారు.

ఉద్యోగం కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపైవుంది

చందూలాల్ బారాదారీ పారిశ్రామికవాడ ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి ప్రకటన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, నవంబరు 1 :

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న సాయంత్రము చందూలాల్ బారాదారి పారిశ్రామికవాడను ప్రారంభిస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వముపైన వున్నదనీ, గ్రామీణప్రాంతాలలో నిరుద్యోగమును, చాలీచాలని ఉద్యోగసమస్యలను పరిష్కరించుటకు గాను ఈ పారిశ్రామికవాడలు స్థాపించబడుతున్నవని చెప్పారు.

మూలాలిలో మూడవ పారిశ్రామికవాడ ఏర్పడనున్నదని, ఇటీవల పరిశ్రమలు చురుకుగా అభివృద్ధి అవుతున్నాయని ముఖ్యమంత్రి చెప్పారు. పరిశ్రమల అభివృద్ధిలో కార్మికులకు వసతి కల్పనలాంటి ఇతర సమస్యలు వున్నట్లు కాగలదని, అందువలన పరిశ్రమలను ఒకచోటనే కేంద్రీకరించకూడదని అన్నారు.

అట్లు పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి రేట్లు తగ్గించాలని శ్రీమతి రోడా నసీన్ చేసిన సూచనకు సమాధానమిస్తూ అట్లుపరిశ్రమలు అంటే ప్రభుత్వానికి సంపూర్ణమైన సానుభూతి వున్నదని అన్నారు. సీలేరు, కొత్తగూడెం, రామగుండం విద్యుత్ పథకాలు పూర్తి అయినప్పుడు అట్లుపరిశ్రమలకు కావలసినంత విద్యుచ్ఛక్తి సప్లయికాగలదని హామీ ఇచ్చారు.

పరిశ్రమ మంత్రి డాక్టర్ యం. యస్. లక్ష్మీనరసయ్య అధ్యక్షోపన్యాసములో రాష్ట్రంలో వివిధరకాల పారిశ్రామికవాడలు గూర్చి, విశదముచేశారు. మద్రాస్ లాంటి దానితో పోలిస్తే పారిశ్రామికంగా ఆంధ్రప్రదేశ్ వెనుకబడివున్నదని అనతికాలంలో మన రాష్ట్రం కూడా శీఘ్రంగా అభివృద్ధి కాగలదని ఆశిస్తున్నామని అన్నారు.

శ్రీమతి రోడా మిస్త్రీ అట్లుపరిశ్రమలు పైకి రావాలంటే విద్యుచ్ఛక్తి రేట్లను సవరించడం అవసరమని, ముడిసరుకుల సరఫరా కూడా చాలినంతగాలేదని చెప్పారు.

పరిశ్రమలు, వాణిజ్య డైరెక్టరు శ్రీ బి. యల్. ఓబుల్ సామ్యవాదసరళి సమాజ స్థాపనలో అట్లుపరిశ్రమలకు ప్రముఖపాత్ర వుందన్నారు.

"ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నసన్‌సార్, విజయవాడ, విశాఖపట్నం, నరంగల్లు, కడప, సామర్లకోట, సంద్యాలలో పరిపూర్ణమైన పారిశ్రామికవాడలు ప్రారంభమైనాయి. చివరిని రెండు గ్రామీణ పారిశ్రామికవాడలు. మామూలు పారిశ్రామికవాడలవేగాక ప్రభుత్వం ప్రవేటు పారిశ్రామికవాడలనుకూడా ప్రోత్సహిస్తున్నది. పారిశ్రామికవేత్తలకు భవన నిర్మాణంలో 60% అప్పుగా సమకూర్చే ఏర్పాటు రాష్ట్ర ఆర్థిక సహాయసంస్థతో చేయబడింది. జిల్లాల్లో పరిశ్రమాభివృద్ధికి అవకాశాలు వున్నచోట గ్రామీణ పారిశ్రామికవాడల ఏర్పాటుకు కార్యక్రమం తయారుఅయింది. నసన్‌సార్‌లో సహకార పారిశ్రామికవాడ ఏర్పాటు మంజూరైంది" అని పరిశ్రమల డైరెక్టరు నివేదికలో తెలిపారు.

జాయింటు డైరెక్టరు శ్రీ కె. సి. రావు వందన సమర్పణ చేశారు.

సమితి కార్యాలయము, న్యూయార్కు, అక్టోబర 31 : సమితి ఖర్చులలో ప్రతి సభ్య దేశం యొక్క వాటాకు మదింపువేసే విధానాల సంఘానికి ఒక భారతీయుడు, ఒక ఫ్రెంచి దేశీయుడు, ఒక పెరూవియా దేశీయుడు ఒక రష్యను నియమితులైనారు.

లాల్-మెకెల్లీ పోటీ ఏర్పాటు

డేవిస్‌కప్ డ్రా: కృష్ణన్, రాల్‌స్టన్ మ్యాచి

బొంబాయి, నవంబర్ 1 : భారత్-అమెరికా డేవిస్‌కప్ అంతర మండలం ఫైనలు కార్యక్రమం దిగువ తెల్పబడింది.

నవంబర్ రెండు-ప్రేమ్‌జిత్ లాల్-మెకెన్లీ.

ఆర్. కృష్ణన్: రాల్‌స్టన్ నవంబర్ మూడు-డబుల్స్ మ్యాచి.

నవంబర్ నాలుగు-లాల్-రాల్‌స్టన్.

కృష్ణన్-మెకెన్లీలకు పోటీ. ఈ పోటీలో లాము గెలువవచ్చునని కృష్ణన్ నేను అన్నారు.

దేశంలో ఉద్రిక్తత రెచ్చగొట్టేందుకు కరాచీ దుష్ప్రచారం

కాశ్మీర్ యుద్ధవిరమణ రేఖవద్ద సంఘర్షణేదీ జరగలేదని ఢిల్లీ జవాబు

దుశ్చర్యలను కప్పిపుచ్చుకోడానికి పాకిస్తాన్ పన్నాగం

న్యూఢిల్లీ, నవంబర్ 1 :

పాకిస్తాన్ ఆరోపించినట్లుగా జేటార్ లోయలో యుద్ధవిరమణ రేఖ పొడవునా భారత సాయుధదళాలకు, "ఆజాద్ కాశ్మీర్" పోలీసులకు సంఘర్షణ జరిగినట్లు భారత ప్రభుత్వానికి ఎట్టి వార్తా అందలేదని విదేశ వ్యవహారాలశాఖ ప్రతినిధి నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

పాకిస్తాన్ లేవనెత్తుతుంటి చర్యలనేవి భారత్ తలపెట్టే ప్రస్తావనేలేదని కూడ ఆయన అన్నారు.

మొన్న భారత సైనికులకు "ఆజాద్ కాశ్మీర్" పోలీసులకు సంఘర్షణ జరిగినట్లు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

పాక్ ఆక్రమితకాశ్మీర్ రాజధాని ముజఫర్‌బాద్‌నుంచి వస్తున్న కల్పితవార్తలను పాకిస్తాన్ తెగ్రవదారం చేస్తున్నదని, తాము (పాకిస్తాన్) పాల్గొన్న విరోధాకర ఘర్షణలను కప్పిపుచ్చడం, లేదా ఉద్రిక్తతను పెంచడం చేయడం పాకిస్తాన్ ఉద్దేశ్యమై వున్నదని ఇక్కడి అభిజ్ఞవర్గాలు అభిప్రాయపడుతున్నవి.

పాకిస్తాన్ కథనం

జేటార్ లోయలో మొన్న భారతీయులు పాల్గొంచిన పెద్దదాడిని ఆజాద్ కాశ్మీర్ పోలీసులు ఎదిరించినట్లు పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రభుత్వం ప్రతినిధి చెప్పినారని పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

అజాద్ కాశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలోకల జేటార్‌లోయలో భారతసైన్యం మొన్న మధ్యాహ్నం 12-30 కు దాడిచేయటం జరిగిందని ముజఫర్‌బాద్‌నుంచి పాకిస్తాన్ ఆబ్సర్వర్ పత్రిక ఒక వార్త ప్రచురించింది. భారత పక్షాన సైనికులు మరణించినట్లు ఆ పత్రిక తెలిపింది.

దాదాపు రెండుగంటల్లో 2000 వేల బారులు ప్రయోగించటంకూడా పేర్కొన్నది. ఆజాద్ కాశ్మీర్ పోలీసులు ఎదిరించగా భారతీయులు సాయంకాలం నాలుగు గంటలకే తిరిగివెళ్ళి పోయారన్నది.

వారిని వెంటాడి పిడుగు 13 మంది మృతి

అమృత్‌సర్ (పంజాబ్ స్టేట్) నవంబర్ 1 : నేడు అమృత్‌సర్ రహదారిపైన కరల అంటోబే 30 కి.మీ. దూరంలో అంబోహిజరీవద్ద పెద్ద తుఫాను వచ్చింది. అందులో అనేకమంది ఒక ఇంటిలో ఆశ్రయం తీసుకుంటున్నారు. ఆ సమయంలో ఇంటి మీద పిడుగుపడి 13 మంది మరణించారు. 3గురు గాయపడ్డారు. ఆ ప్రాంతంలోని బారులకు వెళ్ళా అనే కులు తుఫానులో చిక్కుకున్నారు.

కాంగ్రెస్ పునరుజ్జీవనకు విప్లవాత్మక పథకం

జైపూర్ సభలో చర్చ : శ్రీ సంజీవయ్య వెల్లడి

జైపూర్, అక్టోబరు 31 : కాంగ్రెసు సంస్థ పునరుజ్జీవనానికి తోడ్పడే 'అత్యంత విప్లవాత్మక పథకం' గూర్చి జైపూర్ సమావేశం చర్చిస్తుందని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య వెల్లడి చేశారు.

కామరాజ్ పథకాన్నిగూర్చి సభ సంపూర్ణంగా చర్చిస్తుంది. దాని నిర్వహణకు ఒక కార్యక్రమాన్ని రూపొందిస్తారు.

అఖిలభారత కాంగ్రెసు సంఘం సమావేశం కానున్న సందర్భంలో ప్రదేశ్ కాంగ్రెసు ఒక సావెనీరును తీసుకురానున్నది. దానికి సంజీవయ్య గారు ఈ విషయాలను వెల్లడించారు. సమావేశంలో చర్చించటానికి జాబితా చేసుకున్న 42 అనధికార తీర్మానాల్లో సమావేశం 3 లేక 4 తీర్మానాలను మాత్రమే చర్చించగలదు. ఇందులో ఒకటి కామరాజ్ పథక నిర్వహణకు సంబంధించిన తీర్మానం. మరొకటి 'డెమాక్రాటిక్ సోషలిజం' పదనిర్వచనానికి సంబంధించిన తీర్మానం. ఈ రెండూ అధికార తీర్మానాలుగా ఎజెండాలో చేర్చబడి ఉన్నవి.

ఈ పంచవర్ష ప్రణాళిక సాధించిన అభివృద్ధినిగూర్చి పరిశీలించటానికి, దానిని సమీచీనంగా అమలుచేసే చర్యలను సూచించటానికి ఒక స్థాయిగా సంఘాన్ని ఏర్పాటు చేయాలని శ్రీ శ్యామనందన మిశ్రా ప్రతిపాదించిన తీర్మానాన్నికూడా సభ చర్చించవచ్చును.

నాలుగవ అనధికార తీర్మానం సర్వ ఎన్నికల్లో కాంగ్రెసు అధిష్టానవర్గం పక్షకుబడికల దిట్టమైన కాంగ్రెసు నాయకులను కాంగ్రెసు అభ్యర్థులుగా నిలబెట్టాలని కోరే తీర్మానం.

మరొక తీర్మానం అస్సాంలో పాకిస్తానీ అక్రమ ప్రవేశానికి సంబంధించినది.

జమ్మూ గులాం మహ్మద్, కాశ్మీరు ప్రధాని శ్రీ షాం మద్దీన్, వారి సహచరులు, జమ్మూ అబ్దుల్ రషీద్ ముస్లిగు జాతీయ మహాసభ నాయకులు జైపూర్ సమావేశానికి హాజరవుతారు. కాంగ్రెసు సమావేశానికి ఇంతపెద్ద సంఖ్యలో జాతీయ మహాసభ నాయకులు హాజరవటం ఇదే మొదటిసారి.

రేణిగుంట వెళ్లే రైలుకు ప్రమాదం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

బొబ్బిలి, నవంబరు 1 : విజయవాడనుంచి రేణిగుంట వెడుతున్న నెం 80 పాసింజరుకు సంబంధించిన మూడు పెట్టెలు నేటితెల్లవారుజామున 11-15 కు ఇక్కడ పట్టాలు తప్పాయి. ఎవరికీ గాయాలు తగులలేదు.

ప్లాట్‌ఫారంనుంచి బండి సుమారు పండ గజములదాకు పోయిన తర్వాత మూడవ పాయింటు దగ్గర ఈ ప్రమాదము జరిగింది. ఇంజను నుంచి 4, 5, 6 పెట్టెలు పట్టాలు తప్పాయి. ఇందులో 5 వది బ్రేక్ వాను.

మద్రాస్ వైపు ప్రధానమార్గముపై ప్రమాదము వాట్లింగ్, స్టేషన్‌యార్డులో జరగడమువల్ల 'సమిష్టి మార్గము' పై మద్రాస్‌వైపు రైళ్లను పంపే అవకాశము వున్నది. అందుచేత మద్రాస్-విజయవాడ మధ్య రాకపోకలకు అంతరాయము ఏమీవుండదు.

ఇక్కడ మామూలేస్తున్న డివిజనల్ మెడికల్ ఆఫీసరు శ్రీ రాఘవేంద్రరావు సంఘటనజరిగిన స్థలాన్ని చూచారు. విజయవాడనుంచి సహాయం ఏర్పాటు చేశారు. ప్రధానమార్గమునకు ఏర్పడిన అవరోధము సాయంత్రములోగా తొలగగలదని ఆశిస్తున్నారు.

చైనా దండయాత్ర భారత ప్రజాస్వామ్యానికే దెబ్బ

మాస్కో కార్మికమహాసభలో డాంగే ఖండన

మాస్కో, నవంబరు 1 :

భారతదేశంపై 'ఒక పొరుగుదేశం' జరిపిన సాయుధ దురాక్రమణమూలంగా భారతదేశంలో కార్మిక, ప్రజాస్వామిక ఉద్యమాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ ఎస్. ఏ. డాంగే ఫిర్యాదు చేశారు.

కాంతియుత సహజీవనానికి కట్టుబడివుంటానని వాగ్దానంచేసిన 'ఒక పొరుగుదేశం' అవిధంగా సాయుధ పోరాటానికి, దండయాత్రకు దిగుతుందని ఎవ్వరూ ఆశించివుండలేదు అని క్రెమ్లిన్‌లోని సభాభవనంలో ఏర్పాటు చేయబడిన సోవియట్ కార్మిక సంఘాల పదమూడవ మహాసభలో ప్రసంగిస్తూ అయన విదితం చేశారు.

శ్రీ డాంగే మాట్లాడేటప్పుడు చైనాప్రతినిధివర్గం నాయకుడు తమ స్థానంలో లేరని ముక్కుడి అభిజ్ఞవర్గాలవారు తెలియజేశారు.

"విచ్ఛిన్నవాదుల యత్నాలను ప్రపంచ కమ్యూనిస్టు కార్మికవర్గం కూలదోస్తుందని భారతకార్మిక నాయకుడు హెచ్చరించినప్పుడు మహాసభలోని ప్రతినిధులు పదేపదే హర్షధ్వానాలు చేశారని గూడా అభిజ్ఞవర్గాలవారు చెప్పారు.

భారతదేశంపై చైనా దండయాత్ర చేయటం మూలంగా "అభివృద్ధి నిరోధక శక్తులు ప్రజలమీద కొత్త కొత్త భారాలను మోపటానికి అవకాశం ఏర్పడ్డదని అయన చెప్పారు. శ్రీ డాంగే భారత కమ్యూనిస్టుపార్టీ నాయకుడు గూడా.

భారత పార్లమెంటు భవనం ముందు యిటీవల జరిగిన బ్రహ్మాండమైన ప్రదర్శనను ప్రస్తావించి, శ్రామిక వర్గంలోని చైతన్యాన్ని దృఢభావాలను అది ప్రతిబింబించిందన్నారు.

సోవియట్ యూనియన్ కమ్యూనిజమ్ వంతానుంచి పెరదారివడుతున్నదన్న చైనా నాయకుల వాదాన్ని ఉపహరించి, శ్రీ డాంగే "మీ కార్యక్రమ ద్వారా మీరు మీ దేశంలో పెట్టుబడిదారీ విధానాన్ని పునరుద్ధరించటానికి తోడ్పడుతున్నారనిగాని, లేదా కొందరు ఆరోపిస్తున్నట్లు మా దేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మాణానికి తోడ్పడుతున్నారనిగాని మేము భావించటంలేదు" అన్నారు.

చైనా ప్రభుత్వం, శాంతియుతమైన తటస్థ విధానాన్ని ముఖ్యంగా అనుసరిస్తున్నదన్నారు.

ప్రధానమంత్రి క్రుశ్చేవ్ నాయకత్వం వహిస్తున్న సోవియట్ యూనియన్‌కు శ్రీ డాంగే పూర్తి మద్దతు తెలిపారు.

'అవాంతరపరిస్థితి వాస్తవంగా వున్నది'

ప్రజలు స్థైర్యం కోల్పోకుండా చూడాలని నందా హితవు

న్యూఢిల్లీ, నవంబర్ 1 :

దేశంలో ఇప్పుడు అవాంతరపరిస్థితి వాస్తవంగా వున్నదనీ, ప్రజల స్థైర్యాన్ని కాపాడేందుకు సకల ప్రయత్నాలూ చేయాలనీ దేశీయవ్యవహారాలమంత్రి గుల్జారీలాల్ నందా నిన్న గవర్నర్ల సమావేశంలో మాట్లాడుతూ అన్నట్లు తెలిసింది.

రెండురోజులపాటు జరిగే యీ సమావేశానికి జమ్మూ - కాశ్మీర్ సదరీ రియాసత్, మైసూర్, గుజరాత్ రాష్ట్రాలు తప్ప అన్ని రాష్ట్రాల గవర్నర్లూ, హిమాచల్ ప్రదేశ్, గోవా, పుదుచ్చేరి రాష్ట్రాల లెఫ్టినెంట్ గవర్నర్లూ హాజరవుతున్నారు. గుజరాత్ గవర్నర్ మెహిదీ నవాజ్‌జంగ్ సుస్థిరా వున్నందువల్ల హాజరు కాలేకపోయారు. మహారాష్ట్రి నుంచి తాత్కాలిక గవర్నరు చైనాసి వచ్చారు. పుదుచ్చేరి రాష్ట్రాధిపతి ఈ సమావేశానికి హాజరుకావటం ఇదే మొదటిసారి.

సమావేశానికి ఉప రాష్ట్రపతి జకీర్ హుస్సేన్, ప్రధానమంత్రి నెహ్రూ కూడా హాజరైనారు.

రాష్ట్రపతి ప్రారంభోపన్యాసానంతరం దేశీయ వ్యవహారాల మంత్రి గుల్జారీలాల్‌నందా దేశంలో రాజకీయ పరిస్థితి గురించి, ఆర్థిక మంత్రి టి. టి. కృష్ణమాచారి ఆర్థిక పరిస్థితి గురించీ, ఆహారమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ ఆహార పరిస్థితి గురించి ఉపన్యసించారు.

తర్వాత గవర్నర్లు తమతమ రాష్ట్రాల స్థితిగతులను వివరించినట్లు తెలిసింది. కొందరు తమ రాష్ట్రాలలో నిధుల్లో కమతెక్కడా రాహిత్యం గురించి ప్రస్తావించినట్లు తెలిసింది.

శ్రీ నందా, మొత్తంమీద దేశంలో శాంతి భద్రతల పరిస్థితి మెరుగైనదనీ, అందుకు కొంతవరకూ అవాంతర పరిస్థితి కారణమనీ అన్నారు. పౌర రక్షక దళాల నిర్మాణమూ తదితర పౌర రక్షణ చర్యలూ చక్కగా జరుగుతున్నందుకు సంతోషం వెల్లడించారు. అవాంతర పరిస్థితి ప్రకటించిన కొత్తలో చాలా రాజకీయ పార్టీలు రక్షణ ప్రయత్నాలకు హృదయపూర్వకంగా తోడ్పడినాయనీ, ఇప్పుడు అవి ఆందోళన ధోరణిని నానాటికి ఎక్కువగా చూపుతున్నాయనీ కూడా ఆయన అన్నారు. శ్రీ నందా ప్రసంగంతో ఉదయపు కార్యక్రమం ముగిసింది.

మధ్యాహ్న సమావేశంలో ముందు ఆర్థిక మంత్రి దేశ ఆర్థిక పరిస్థితిని వివరించుతూ అవి అంతబాగా లేదని చెప్పారు. ముఖ్యంగా వ్యవసాయోత్పత్తిలో తరుగుదలను ప్రస్తావించి నీటివనరులను పూర్తిగా వినియోగించుకోవలసిన అవసరాన్ని అయన తెలియజేశారు. ఉత్పత్తిదారులకు సబబైన ధరలు ముట్టేటట్లూ, నిర్ణీతమైన ఆదాయాలవారికి ముఖ్యంగా స్వల్ప ఆదాయాలవారికి, జీవనవ్యయం పెరిగిపోకుండా నివారించేటట్లూ చూసుకోవాలని కూడా ఆయన అన్నారు.

తర్వాత ఆహారమంత్రి మాట్లాడుతూ, ఉత్పత్తిని అధికంచేయటానికి గట్టిగా ప్రయత్నించాలన్నారు. వచ్చేయేడాది పశ్చిమ బెంగాల్‌లో కూడా వరిపంట బాగావుండేటట్లు కనిపిస్తున్నదనీ, ప్రత్తి, నార పంటల పరిస్థితి కూడా తృప్తికరంగా వున్నదనీ అన్నారు.

కేంద్రంలో వ్యవసాయానికి సంబంధించిన వ్యవహారాలుచూసే అన్నిశాఖల పనినీ సమన్వయించేందుకు ఏర్పాటు జరిగిందనీ, రాష్ట్రాలలో కూడా అటువంటిది చేయాలనీ అన్నారు.

ప్లానింగ్ కమిషన్ తాత్కాలిక ఉపాధ్యక్షుడు సి. ఎం. త్రివేది మూడవ ప్రణాళిక అమలుగురించి మధ్యకాల పరిశీలనవల్ల తేలిన అంశాలను తెలియజేశారు. వ్యవసాయంలో వెనుకంజ జేయటం తటస్థించినా రవాణా, విద్యుచ్ఛక్తి అభివృద్ధి తృప్తికరంగా వున్నదన్నారు. పరిశ్రమలకు అంతర్రాష్ట్రీయ విద్యుచ్ఛక్తి 'గ్రిడ్' ఏర్పాటు కావటాన్ని హర్షించి, ఇతర రాష్ట్రాలుకూడా ఆ మార్గం అనుసరించాలన్నారు.

రాష్ట్రపతి ఉపన్యాసంలో మరికొన్ని అంశాలు

గవర్నర్ల సమావేశాన్ని ప్రారంభిస్తూ రాష్ట్రపతి రాధాకృష్ణన్ చేసిన ఉపన్యాసంలోని కొన్ని అంశాలు ఈ పత్రికలో నిన్ననే ప్రచురితమైనాయి. మిగతా అంశాలను ఇప్పుడు ప్రచురిస్తున్నాము.

రాష్ట్రపతి తమ ఉపన్యాసంలో ఆహారోత్పత్తిలో వెనుకంజగురించీ, పరిపాలనాశాఖలో అవినీతిగురించీ, ప్రణాళికా ప్రణాళికగురించీ కూడా ప్రసావించారు.

పరిపాలనావ్యవస్థ అంతటికీ, మూలాధారము శక్తివంతము. సమర్థము. అవినీతి రహితము అయిన సిబ్బంది, ఆ సిబ్బంది నిత్య వ్యవహారంలో అనవసర ఆక్రమ జోక్యాలు వారిని బలహీనపరచటమేకాక, వారిని తాము ఏమిచేయాలో ఏమి చేయకూడదో కూడా తెలియని పరిస్థితిలో పడవేస్తాయి దురదృష్టవశాత్తూ కొంతమంది ప్రజానాయకులపైనా, ఉద్యోగులపైనా అవినీతి ఆరోపణలు అడేవనిగా చేయబడుతున్నాయి. గోరంతలు కొండంతలుగా చేయబడితే కావచ్చు. కాని అసలు అటువంటివి జరిగినవనే యథార్థాన్ని మనం గుర్తించి, వ్యవహరించాలని రాష్ట్రపతి అన్నారు.

ప్రణాళిక ప్రగతి గురించి ప్రస్తావిస్తూ రాష్ట్రపతి ఇట్లా అన్నారు: జాతీయాదాయము పెరుగుదల కూటుపడటానికి ప్రధాన కారణం వ్యవసాయోత్పత్తి అనుకున్న రీతిగా పెరగకపోవటమే. అందుచేతనే 1963-64 సంవత్సరంలో అధికోత్పత్తి కి అదనంగా 21 కోట్లు రాష్ట్రాలు ఇర్చు చేయటానికి నిశ్చయించటమయింది. సమాజవికాస కార్యక్రమం కూడా అధికోత్పత్తికే అధిక ప్రాధాన్యం ఇచ్చేటట్లు చూడబడుతున్నది.

చంద్రమండల యాత్రను రష్యా విరమించిందని చెప్పలేము

—ప్రెసిడెంట్ కెనెడీ ప్రకటన

వాషింగ్టన్, నవంబర్ 1 :

సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ ఇటీవల చేసిన ప్రకటనలను బట్టి, చంద్రమండలం చేరడానికి జరుగుతున్న పోటీనుంచి సోవియట్ యూనియన్ తప్పుకున్నదని భావించే వీలులేదని అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ నేను ఇక్కడ చెప్పాను.

చంద్రమండలం చేరడానికి సోవియట్ యూనియన్-అమెరికా సమిష్టిగా ప్రయత్నించాలంటూ తాము చేసిన ప్రతిపాదనకు సోవియట్‌యూనియన్ ఆమోదం లభించనంత వరకూ అమెరికా తన అంతరిక్షపరిశోధనా కార్యక్రమాన్ని కొనసాగించవలసిందేనని అధ్యక్షుడు విలేఖరులగోష్ఠిలో తెలియజేశారు.

శ్రీ క్రుశ్చేవ్ ప్రకటనను కొంతమంది అపార్థం చేసుకున్నారని తాము భావిస్తున్నట్లు శ్రీ కెనెడీ సూచించారు. కొందరు అనుకున్నట్లుగా కాక సోవియట్ యూనియన్ తన అంతరిక్ష పరిశోధనా కార్యక్రమాన్ని కొనసాగిస్తూనే ఉన్నదని శ్రీ క్రుశ్చేవ్ స్పష్టం చేశారు. చంద్రమండలయాత్రకు మరింత విస్తృతమైన సన్నాహాలు చేసుకోవలసి ఉంటుందనిమాత్రమే సోవియట్ ప్రధాని తెలియజెప్పినట్లు వివరించారు.

అంతరిక్షపరిశోధన అమెరికా భద్రతకు అతి ముఖ్యమైనదని, అందువల్ల ఆ కార్యక్రమాన్ని కొనసాగించకి తప్పదని అధ్యక్షుడు స్పష్టం చేశారు.



రాష్ట్రపురోభివృద్ధి

మహిళాభివృద్ధి క్షేమం

వ్యయాలు పెరుగుతూ, కుటుంబాలు భగ్నమవుతూ ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో మహిళ ఉద్యోగం చేయడం ఎంతో ఉపయోగకరమైంది. అయితే గృహిణులుగా, తల్లులుగా పిల్లలను తోడ్పడే అలంకారంలో పెంచడం సంక్షేమ శాఖ కమ్యూనిటీ వెల్ఫేర్ కేంద్రాలను నిర్వహిస్తున్నది. వృత్తి నైపుణ్యానికే తత్ఫలితంగా అభివృద్ధికే అవి తోడ్పడుతాయి.

ఆరోగ్యవంతమైన మంచి అలవాటు అలవడడానికి క్షేత్రాయణం యుక్తమైనది. 3–7 సంవత్సరాల పిల్లలను పాఠశాలకు పంపే వరకు పాలు, పేనూనె, నిలువు బొగ్గు ఇవ్వడం జరుగుతూ వస్తుంది. ప్రీ స్కూల్ తరగతులలో ఆటలు, సంగీతం ద్వారా వారికి శిక్షణ చేస్తారు.

ప్రసూతి సహాయకులు

మహిళా సంక్షేమశాఖ గ్రామంలో శిక్షణ పొందిన మంత్రసానులు ఉపయోగాలు చేస్తారు. వీరు స్కూల్ తరగతులు నిర్వహించడంలో నిర్వాహకులకు సహాయపడతారు. సాధారణమైన జబ్బులకు మందులు ఇస్తారు. గర్భవతులు, బాలింతలకు సంబంధించిన కేసులు చూస్తారు. పురుళ్లు పోస్తారు.

తొలి అడుగు జీవితం గడిపే ఆదివాసి స్త్రీల ప్రయోజనార్థం ప్రత్యేక శాఖలను నిర్వహిస్తున్నారు. లోగడ వేరన్న జాతులుగా పరిగణించబడిన ఎరుకుల, యానాది, సుగాలి మొదలైన తరగతులవారి కరకు కూడా ఇటువంటి వాటిని నెలకొల్పారు.

అనాథస్త్రీలకు సహాయం

మహిళల ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక అభివృద్ధికి తోడ్పడడమే మహిళా సంక్షేమ శాఖ ప్రధాన సేవా కార్యక్రమాల లక్ష్యం. ఆంధ్రరాష్ట్రంలో సేవాగృహాలలో చేరుస్తారు. అక్కడ వారికి విద్య, వైద్య సౌకర్యాలు లభిస్తాయి. స్వయంశక్తిపై ఆధారపడగలగడానికి వీలుగా వారికి చేతివృత్తులలో శిక్షణ ఇస్తారు. శిక్షణ ముగిశాక వారి పునరావాసానికి శాయశక్తులా కృషి చేస్తారు.

విద్యావంతులైన నిరుద్యోగులకు స్టెనోగ్రఫీ, టైపింగ్, షార్టుహాండ్, అకౌంటెన్సీ, బ్యాంకింగ్, కమర్షియల్ ప్రాక్టీస్, సెక్రటేరియట్ కోర్సుల వంటి సాంకేతిక విషయాలలో శిక్షణ ఇచ్చేందుకు వృత్తివనుల శిక్షణా కేంద్రాలను నెలకొల్పారు. వీటిలో శిక్షణ పొందినవారికి మంచి ఉద్యోగావకాశాలు ఉంటాయి.

ఆప్టర్ కేర్ సంస్థలు

మహిళలకు నైతికమైన ప్రమాదాలు కలుగకుండా వారికి గరిష్ఠమైన జీవితాన్ని ప్రసాదించే నిమిత్తం రాష్ట్రం [illegible]

[illegible] 7–18 సంవత్సరాల [illegible] బాలల గృహాలను పారంభించారు. వీటిలో బీద, అనాథ బాలలను పోషిస్తారు. స్థానిక విద్యా సంస్థలలో విద్య గరపుతారు.

బాలల కార్యకలాపాలు

బాలల సాంస్కృతిక కార్యకలాపాల నిమిత్తం బాల విహారాలను పారంభించారు. తమ ప్రతిభా సామర్థ్యాలను స్వేచ్ఛగా పెంపొందించుకోడానికి తగు సౌకర్యాలు కల్పించుకోజాలని బీద పిల్లలకు ఇవి వర ప్రసాదాల వంటివి. కేవలం కొండజాతుల పిల్లల కొరకు విశాఖపట్నం జిల్లా దొనూర్, ఆదిలాబాదుజిల్లా ఉట్నూరులలో రెండు క్రిచె—ప్రీ బేసిస్ తరగతులను ప్రారంభించారు. ఈ సంస్థలలో ఒక్కొక్కదానిలో 50 మంది శిశువులు పిల్లలను చేర్చుకొన్నారు. ఉదయంపూట తల్లులు ఎక్కడో దూరంగా పని పాటా చేసుకుంటున్న సమయంలో వారి పసిపిల్లలను ఈ సంస్థలలో సంక్షిప్తారు. కేవలం నిమ్నజాతులవారి నిమిత్తం మహిళా సంక్షేమ కేంద్రాలలో సహా ఇటువంటి నాలుగు సంస్థలను నెలకొల్పారు. వీటిలో రెండు జంట నగరాలలోనూ ఒకటి మహబూబ్‌నగర్‌జిల్లాలోని దేవరకద్రలోనూ, మరొకటి కర్నూలుజిల్లా పాలకొల్లులోనూ పని చేస్తున్నాయి.

1962–63 వ సం. లో నిజామాబాదు, నల్గొండ, ఏటూరు చెరువు (మెదక్ జిల్లా) లలో ఒక్కొక్కటి చొప్పున మూడు బాలల గృహాలను ప్రారంభించారు. హైదరాబాదు, బజ (మహబూబ్‌నగర్ జిల్లా), సిద్దిపేట (మెదక్‌జిల్లా), వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నల్గొండ, నిజామాబాదు, ఆదిలాబాదులలో 9 బాల విహారాలను తెరిచారు.

56 మహిళా సంక్షేమ శాఖలు, విముక్త జాతి స్త్రీల కొరకు ఉద్దేశించిన 7 ప్రత్యేక శాఖలు, గిరిజన స్త్రీలకు సంబంధించిన 18 ప్రత్యేక శాఖలు, 5 సేవా గృహాలు, 8 వృత్తి నేర్పుల శిక్షణా కేంద్రాలు, 4 స్టేట్ అప్లర్ కేర్ సంస్థలు, 4 బాల్బా ఆశ్రయాలు, 15 బాలల గృహాలు, 2 బాల విహారాలు సంతృప్తికరంగా పనిచేయడంలో రాష్ట్ర మహిళా సంక్షేమశాఖ మహిళలు, బాలల సేవా రంగంలో మరో ఫలప్రదమైన సంవత్సరాన్ని పూర్తిచేసినట్లయింది.

ఉద్యోగావకాశాలు

ఆర్థిక ప్రణాళిక ముఖ్య లక్ష్యాలలో దేశంలో నిరుద్యోగ పరిస్థితిని మెరుగుపరచడానికి ఉద్యోగావకాశాలను పెంపొందించడం ఒకటి. మూడవ ప్రణాళికలో ఉద్యోగాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత నివ్వారు. కనీసం కొత్తగా వచ్చే ఉద్యోగార్థులకైనా ప్రణాళికా కాలంలో ఉద్యోగాలు అందించేయడానికి ఏటేటా ఈ ప్రణాళికను రూపొందించారు.

ప్రణాళిక పథకాల క్రింద ఆర్థిక కార్యకలాపాలు పెరిగిపోవడమే దీనికి కారణం.

నిరుద్యోగ పరిస్థితి

ఉద్యోగాలు పొందేవారి సంఖ్య పెరగడంతో పాటుగా ఉద్యోగాల నిమిత్తం ఉద్యోగ సాధక కేంద్రాలలో తమ పేర్లు నమోదు చేసుకొనే వారి సంఖ్య కూడా పెద్ద నారంగా పెరిగింది. ఉద్యోగ సాధక కేంద్రాలలో పేర్లు రిజిస్టరుచేసి ఇంకా ఉద్యోగాలు పొందని వారి సంఖ్య 1962 జూన్ నెలాఖరు నాటికి 1.16 లక్షలు ఉండగా 1963 జూన్ మాసాంతానికి 1.30 లక్షలు ఉంది. ఈ సంఖ్య పెరుగుదలకు మూతన ఉద్యోగ సాధక కేంద్రాలను ప్రారంభించడాన్ని కొంత వరకు కారణంగా పేర్కొనవచ్చు. నిరుద్యోగ పరిస్థితిలో ఏర్పడుతున్న ఈ పెరుగుదలను బట్టి అదనంగా ఏర్పడుతున్న ఉద్యోగావకాశాలకూ, పెంపొందుతున్న ఉద్యోగార్థుల సంఖ్యకూ మధ్య చాలా అంతరమున్నట్లు తెలుస్తున్నది.

తృతీయ పంచవర్ష ప్రణాళిక తరువాతి అర్థభాగంలో కేటాయింపులను పెంపొందించడమువల్ల ఉద్యోగావకాశాల పరిస్థితి గడచిన రెండు ప్రణాళికల కంటె చాలావరకు చక్కబడగలదని ఆశించబడుతున్నది. ఇదిగాక ప్రస్తుత జాతీయ అత్యవసర పరిస్థితిలో సాయుధ దళాలు, రక్షణ ఉత్పత్తులను పెంపొందించడంవల్ల సాంకేతిక నిపుణులకూ, దేహదార్ఢ్యంగల వ్యక్తులకూ అధికంగా ఉద్యోగావకాశాలు ఉంటాయి.

విద్యావంతులైన నిరుద్యోగులు

రాష్ట్రంలోని ఉద్యోగ సాధక కేంద్రాల ఆరు సంవత్సరాల 'లైవ్' రిజిష్టర్లను పరిశీలించినట్లయితే విద్యావంతులైన దరఖాస్తుదార్లు, నిపుణతలేని పనివారలు ఎప్పుడూ కూడా అధికంగానే ఉన్నట్లు వెల్లడుపుతుంది. సాధారణంగా ఇటువంటివారికి గల ఉద్యోగావకాశాలు కూడా తక్కువే. ప్రతి సంవత్సరం పాఠశాలల నుంచి వస్తున్న అభ్యర్థుల సంఖ్య పెరుగుతుండడంతో విద్యావంతులైన నిరుద్యోగుల సమస్య తీవ్ర రూపం దాలుస్తున్నది. కాయకష్టానికి సంబంధించిన పనులను చేయడానికి ఇటువంటివారు సాధారణంగా ఇష్టపడక పోవడంతో ఈ సమస్య తీవ్రతర మవుతున్నది.

వృత్తివనుల మార్గదర్శక కార్యక్రమం ద్వారా వారి అభిప్రాయాలను మార్చి మూతన పరిశ్రమలలో ఫలప్రదమైన పనులను వారు చేసేట్లు చేయడానికి ప్రయత్నం జరుగుతున్నది. కొత్త పరిశ్రమలలో ఆధునిక ఉత్పత్తి విధానాలను అవలంబించవలసి ఉంటుంది. కాబట్టి అటువంటి పనులలో విద్యావంతులైన వ్యక్తులు చేరడానికి వీలుగా అపారమైన సాంకేతిక, వృత్తివనుల సౌకర్యాలు అవసరం.

నిరుద్యోగులైన స్వర్ణకారులు

బంగారం కంట్రోలు నిబంధనల ఫలితంగా రాష్ట్రంలో అనేకమంది స్వర్ణకారుల వృత్తికి దెబ్బ తగిలింది. వారికి ప్రత్యామ్నాయ వృత్తులను కల్పించడం మరో సమస్యగా పరిణమించింది. ఆంధ్రప్రదేశ్ స్వర్ణకారులు పునరావాస సంఘం సిఫార్సులను పురస్కరించుకొని సంప్రదాయ సిద్ధమైన ఈ పనివారలకు తగిన పనులు కల్పించడానికి అనేక క్రొత్త పరిశ్రమలను ప్రారంభిస్తున్నారు. ఉపాధి కోల్పోయిన స్వర్ణకారులకు తగిన ఉద్యోగాలు చూపించడానికి ఉద్యోగ సాధక కేంద్రాల అధికార్లు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

మానవ శక్తి

ఉద్యోగావకాశాల కొరతవల్ల పనిపాటలు లేకుండా చాలామంది ఉండగా మెడికల్, ఎంజినీరింగ్ ఇంజనీర్లు, డ్రాఫ్ట్స్‌మన్, కెమిస్టులు, డాక్టర్లు, ఉపాధ్యాయులు, ఫిట్టర్లు, టర్నర్లు మొదలైన వృత్తివనులు, సాంకేతిక పనులకు అభ్యర్థుల కొరత ఉండడం వింతగా ఉంది. పరిశ్రమలకూ, వైద్య, ఆరోగ్య విద్య సేవల విస్తరణకూ కావలసిన సాంకేతిక ఉద్యోగుల కొరత ఉన్నదనే విషయాన్ని ఈ పరిస్థితి వెల్లడిస్తున్నది. కాగా ఈ కొరత ప్రస్తుత జాతీయ అత్యవసర పరిస్థితిలో సైన్యానికి, ఆర్డినెన్సు ఫ్యాక్టరీలకు వివిధ రకాల సాంకేతిక నిపుణులు అధిక సంఖ్యలో కావల్సి ఉన్నందున ఇప్పుడు బాగా కన్పిస్తున్నది. కనుక సాంకేతిక విద్య శిక్షణా సౌకర్యాలను తక్షణమే భారీయెత్తున విస్తృతి కలించవలసిన అవసరం ఉంది.



విశాఖపట్టణంలో శిక్షణ పొందుతున్న హోంగార్డుల బృందం.

శ్రీరంగం

అమెరికాతో గట్టిగా పోటీచేసే ప్రయత్నం

భారత్ అవకాశాలపై కృష్ణన్ వివరణ

బొంబాయి, నవంబర్ 1: అంతర్జాతీయ టెన్నిస్‌రంగంలో అమెరికాకు భారతదంపె అధిరభ్యాతి వున్నప్పటికి డేవిస్ కప్ అంతర మండలం పైనలులో భారతీయులు కష్టించి, దేశభ్యాతిని నిలిపేందుకు యత్నించగలరని భారత జట్టు నాయకుడు శ్రీ ఆర్. కృష్ణన్ నిన్న ఇక్కడ ఒక గోష్ఠిలో పేర్కొన్నారు.

భారత్, అమెరికాలకు అంతర మండలం ఫైనలు ఇప్పటి భారత క్రికెట్ క్లబ్ కోర్టుల్లో నవంబర్ రెండవ తేదీనుంచి జరుగుతవి.

ఈ పేటీలకనిగాను కొత్తగా ఇనుక కోర్టులు నిర్మించారు. భారత్ ఆటగాళ్ళు వాటికి అలవాటుపడేటట్లు తోడ్పడుతున్నది.

ఆట కొంత వెమ్మదిగా సాగేందుకు ఏర్పాటు కోర్టు యిది. బంతి బౌండు పడ్డాక నామూలు అంత ఎత్తు లేదనుః భారత్‌లో ఇదే అమికమైన "స్లో కోర్టు"గా భావించబడుతున్నది:

ఇట్టిది భారత్‌కు అమిత అనుకూలమైనట్టిదికాదా? అని అడుగగా మెకెన్రో, ఫ్రాలింగ్, రాత్‌స్టన్‌వంటి ఆటగాళ్ళు అతి త్వరగా కొత్త వాతావరణానికి అలవాటు పడగలరన్నారు.

"పేస్-బిత్‌లాల్, ముఖర్జీలు చాలా బాగా ప్రాక్టీసు చేస్తున్నారని, ఇప్పుడు వారిలో ఎవరు మెరుగో చెప్పే పాధ్యకాదని అన్నారు.

భారత్, అమెరికాలు ఈ వరకు రెండు పర్యాయాలు అంతర మండలం పోటీలో ఎదురుపడినారు, మొదటిసారి 1958 లో భారత్‌పై అమెరికా 4–1 మ్యాచీలో గెలుపొందింది.

రెండు సంవత్సరాలక్రితం జరిగిన పోటీలో అమెరికా భారత్‌పై 3–2 మాచీలో విజయమొందింది.

అమెరికాజట్టులోని మెకెన్రో ప్రమత వింబుల్డన్ ఛాంపియన్–22 సంవత్సరాల వయసుకల మెకెన్రో నవర్ టెన్నిస్‌లో ప్రఖ్యాతి వహించారు.

రాల్‌స్టన్ డబుల్స్‌ఆటలో పేరొందారు. మెకెన్రో ఆటగాడు ఒనూనా, రాల్‌స్టన్‌ల 1960 లో వింబుల్డన్ డబుల్స్ ఛాంపియన్‌షిప్ సాధించారు. ఈ సంవత్సరారంభంలో మెకెన్రో తో కలసి అమెరికా ఛాంపియన్‌షిప్ గెలుచుకొన్నారు.

ఏలూరులో ఉద్యోగుల ఆటల పోటీలు

ఏలూరు, అక్టోబర్ 29: పశ్చిమ గోదావరిజిల్లా ఎన్. జి. జి. ఓ సంఘ వార్షికోత్సవ సందర్భంలో జరపబడిన ఆటల పోటీలలో గెలుపొందినవారి వివరమిది: బాడ్‌మింటన్ (5 గురు) 1. రెవెన్యూ అఫీషియల్స్‌క్లబ్, ఏలూరు. 2. ఎన్. జి. జి. వో అస్సోసియేషన్, పోలవరం. బాడ్‌మింటన్ (డబుల్స్) 1. రెవెన్యూ అఫీషియల్స్‌క్లబ్, ఏలూరు, 2. శ్రీ కె. రామస్వామి, పోస్టుమాస్టర్ ఏలూరు.

చదరంగం: 1. శ్రీ బి. మాధవరావు ఎంతలా పూడి. 2. శ్రీ ఎన్. ఎన్. ఉప్పలాచార్యులు–ఏలూరు.

కారమ్స్ (డబుల్స్) 1. బి. వి. రాఘవరావు, ఎం. కె. మొహిద్దీన్ (పోలవరం), 2. శ్రీ ఎం. వీరభద్రరావు, శ్రీ ఎం. చలపతిరావు (ఏలూరు–కారమ్స్ (సింగిల్స్) బి. వి. రామపరావు (గోపాలపురం), 2. ఎన్. వీరభద్రరావు (ఏలూరు).

సైకిల్ రేస్. 1. కె. వి. సత్యనారాయణ, ఏలూరు, 2. కె. కె. రామస్వామి, ఏలూరు, ఎం. కె. మొహిద్దీన్ ఏలూరు.

విచిత్రవేషం: శ్రీ జి. రామారావు.

(స్వ. వి.)

రుమేనియా శిల్పాల ఛాయా చిత్ర ప్రదర్శన

ముఖ్యమంత్రిప్రారంభోత్సవం

మద్రాసు, నవంబరు 1: కేవలం కూపస్థ మండూకాలవలె జీవించక, ఇతరదేశాల గొప్పదనాన్ని తెలుసుకోవాలని, అప్పుడే విదేశాల మధ్య సాన్నిహిత్యం పెంపొందుతుందనీ, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం నేటి ఉదయం ఇక్కడ ప్రభుత్వమ్ము ప్రదర్శనశాల శతవార్షికోత్సవ మందిరంలో రుమేనియా ప్రాచీన శిల్పాల ఛాయాచిత్రప్రదర్శనకు ప్రారంభోత్సవం జరుపుతూ హితవు చెప్పారు.

ఈ ప్రదర్శనను లలితభారత లలిత కళల, చేతివనులసంఘం సహకారంతో మద్రాసు యువ చిత్రకారులు, శిల్పులసంఘం ఏర్పాటుచేసింది. ఇందులో రుమేనియా దేశానికి చెందిన 70 ప్రాచీన శిల్పాల ఛాయా చిత్రాలు ఉన్నాయి.

ప్రారంభోత్సవసభకు ప్రభుత్వ వస్త్రప్రదర్శనశాల సూపరింటెండెంట్ డి. ఎస్. టి. సత్యమూర్తి అధ్యక్షతవహించారు. మద్రాసు యువచిత్రకారులు, శిల్పులసంఘం అధ్యక్షుడు శ్రీ సి. వి. జాకీరాజ్, ముఖ్యమంత్రికి, సభాధ్యక్షునకు, సభికులకు స్వాగతం చెప్పారు. సంఘ ఉపాధ్యక్షురాలు కుమారిరాణి పూడయ్య మాట్లాడుతూ, ఇక్కడ ఇప్పుడు ప్రదర్శించబడిన రుమేనియా శిల్పాలకు దక్షిణ భారతంలోని కొన్ని శిల్పాలకు పోలికలు కలవనీ లలిత కళల అభివృద్ధికోసం మానవుడు చేసినకృషికి జాతి, మత విభేదాలు, అవరోధాలు కాలేదనీ చెప్పారు.

సభాధ్యక్షుడు డా. సత్యమూర్తి ప్రసంగిస్తూ ఇలాంటి ప్రదర్శనలవల్ల ఒక దేశం ప్రజలు మరొకదేశం సంస్కృతిని బాగా అర్థం చేసుకోగలుగుతారనీ, ఇట్టి వల్ల కొంతవరంగా ప్రపంచమంతటా ఇట్టి ప్రదర్శనలు ఏర్పాటై బహుజనావరణ పొందుతున్నాయనీ, జపాన్‌లో ఏర్పాటు చేయబడిన భారతీయ శిల్పకళాప్రదర్శనకు మద్రాసునుంచి కూడా శిల్పాలువెళ్ళాయనీ తెల్పారు. ఇప్పుడు ఇక్కడ ఏర్పాటు చేయబడిన ప్రదర్శనలో చరిత్రకు పూర్వం, ఆ తరువాతకూడా రుమేనియా దేశంలో ఉద్భవించిన శిల్పకళా సంపదను కనడనీ, ఈ శిల్పాలపై ప్రాచీన రోమన్ శిల్పకళా ప్రభావం విస్పష్టంగా కనిపిస్తోందనీ చెప్పారు. కొన్నిశిల్పాలకు భారతీయ శిల్పాలతో దగ్గర పోలికలున్నాయనుకూడా ఆయన తెలియజేశారు.

ప్రదర్శనకు ప్రారంభోత్సవం జరుపుతూ ముఖ్యమంత్రి ఇంకా ఇలా అన్నారు. "ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసేందుకు తోడ్పడిన భారత, రుమేనియా ప్రభుత్వాలకు మన కృతజ్ఞత వెల్లడించవలసి ఉంది. ఏ దేశప్రజలు కూపస్థమండూకాలవలె కాలం వెళ్ళబుచ్చి ప్రయోజనం లేదు. ఇలాంటి ప్రదర్శనలను చూచినందువల్ల ఇతర దేశాల గొప్పదనాన్ని మనం అర్థం చేసుకోగలుగుతాం. అప్పుడే ఆ యా దేశాలమధ్య సాన్నిహిత్యం అభివృద్ధి చెందుతుంది. వివిధ నాగరకతలు ఎలా అభివృద్ధి చెందాయో, ఒక దానిమీద మరొకదాని ప్రభావం ఏమిటో తెలుసుకొనడానికి ఈ ప్రదర్శనలు బాగా ఉపయోగపడుతాయి.

సంఘ కార్యదర్శి శ్రీ ఎన్. జి. రాఘవదేవ్ వందన సమర్పణంచేస్తూ చిత్రకారులు సంఘాలు ఇలాంటి ప్రదర్శనలు ఏర్పాటు చెయ్యడానికయ్యే ఖర్చులను కేంద్రప్రభుత్వ విజ్ఞానశాస్త్ర సాంస్కృతిక వ్యవహారశాఖ భరించాలనీ, అప్పుడే కళాకారులను ప్రోత్సహించినట్లు అవుతుందనీ విజ్ఞప్తి చేశారు.

ప్రదర్శన నవంబరు 7 వ తేదీ వరకు ఉంటుంది. నిత్యం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటలవరకు చూడవచ్చు.

తిరుపతి మండల ఆటల పోటీలు

తిరుపతి, అక్టోబర్ 29; చిత్తూరుజిల్లా సెకండరీ పాఠశాలల ఎథ్లెటిక్ సంఘం ఆధ్వర్యాన తిరుపతి మండల ఆటలపోటీలు ఇప్పటి ఎస్. వి. ఆర్ట్సుకాలేజి గ్రౌండ్స్‌లో నవంబర్ రెండవ తేదీనుంచి జరుగుతవి.

ఉదయం పోటీలు, సాయంకాలం బహుమాన ప్రదానోత్సవం జరుగుతవి.

శ్రీ కె. ఆదికేశవులునాయుడు, డాక్టర్ కె. పండితరావు, శ్రీ పై. కృష్ణమూర్తి, శ్రీ ఆర్. నాదమునిరెడ్డివంటి ప్రముఖులు ఉత్సవాలలో ప్రముఖ పాత్ర వహిస్తారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

ఆదివారం నవంబరు 3

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6–30 సుప్రభాతం, వాద్యక్రమ వివరణ 6–45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6–55 సూక్తిముక్తావళి 7–15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే) 7–30 అమరవాణి సంస్కృత కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 7–45 ఏ. ఆర్. అతవాలే: తుమ్రీ 8–15 దేశభక్తి గీతాలు: బృందగానం 8–30 సుబద్ర సంగీత్: రంగారావ్ కాదంబరి 8–45 పిల్లలకు పాటలు 9–00 వాతావరణసూచన, బచ్చోంకేలియే 9–30 ప్రసారసమాప్తి.

మ॥ 12–30 చిత్రజగత్ 1–00 రంగవల్లి స్త్రీల కార్యక్రమం 1–40 హిం. వా. 2–00 వాతావరణసూచన, ప్రాదేశిక సమాచార సంగీత్ 2–10 ఉ. వా. 2–20 బాలవిహారం పిల్లల కార్యక్రమము 3–00 ప్రసార సమాప్తి.

3–30 రేడియో సంగీత్ సమ్మేళన్ (మద్రాస్‌నుండి రిలే) 5–00 ప్రసార సమాప్తి.

సా॥ 6–00 స్థానిక ప్రకటనలు 6–05 ప్రాం. వా. 6–15 ప్రసిద్ధగాయం 6–20 నగరజీవితశోభలకు 7–15 మెహఫిల్–ఇ–షేర్: (ఉర్దూ) స్త్రీయకవిత 7–30 బి ఎలె 8–30 (ఢిల్లీనుండి రిలే) 8–45 (హిందీ) ప్రసంగం 8–55 ఆం. ప్రసంగం 9–15 ఉ. వా. 9–30 బి ఎలె 10–35 బి ఎలె 11–00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

కడప

252.1 మీ (1190 కిలోహెర్ట్జ్)

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

(హైదరాబాద్ మాదిరి)

(89.42 మీటర్లు)

ఉ. 6–30 హైదరాబాద్ ఎ ఎలె 7–45 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

8–00 ఎ ఎలె 8–30 ఎస్. ఎస్. శ్రీనివాసన్: వేణువు 9–30 ప్రసార సమాప్తి

(42.02 మీటర్లు)

మ॥ 12–30 ఎ ఎలె 2–10 వి. వి. శతగోపన్–జి. ఎస్. బాబు ప్రమాణం 2–20 ఎ ఎలె 3–00 ప్రసార సమాప్తి 3–30 ఎ ఎలె 5–00 ప్రసార సమాప్తి

(60.12 మీటర్లు)

సా. 6–00 ఎ ఎలె 6–20 గ్రామస్థుల కార్యక్రమం 7–15 గ్రామస్థుల కార్యక్రమము 7–30 రేడియో సంగీత్ సమ్మేళన్ (బెంగుళూరునుండిరిలే) 8–55 ఎ ఎలె 9–15 అం. కార్యక్రమము 9–25 విరామ సంగీతం 9–30 రేడియోసంగీత్ సమ్మేళన్ (మద్రాస్ నుండి రిలే) 11–00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ 6–30 శుభోదయం 6–35 ప్రసార విశేషాలు 6–45 భక్తిరంజని: బదరీనారాయణ సుప్రభాతం 6–55 సూక్తిముక్తావళి 7–15 సంగీతశిక్షణ 7–30 అమరవాణి సంస్కృత కార్యక్రమము 7–45 త్యాగరాజకృతి సమామ్నాయం: బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి 8–15 దేశభక్తిగేయాలు 8–30 పాలవెల్లి పిల్లల కార్యక్రమము 9–00 ప్రసార సమాప్తి.

మ. 12–30 ఎస్. పి. హెచ్. కృష్ణమాచార్యులు: వయోలిన్ 1–00 రంగవల్లి స్త్రీల కార్యక్రమము (హైదరాబాద్‌నుండి రిలే) 1–40 హిం. వా. 2–00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి 3–30 రేడియో సంగీత్ సమ్మేళన్ (మద్రాస్‌నుండి రిలే) 5–00 ప్రసార సమాప్తి.

సా. 6–00 స్థానిక ప్రకటనలు 6–05 ప్రాం. వా. 6–15 నేటి విశేషము 6–20 ప్రయాగ నరసింహాశాస్త్రి కథాకాలక్షేపం పరిశిలావళి 7–15 గ్రామస్థుల కార్యక్రమం 7–30 రేడియో సంగీత్ సమ్మేళన్ 8–55 నేటిముఖ్యాంశాలు 9–15 అంగ్ల కార్యక్రమము 9–25 ఈవెలె పాట 9–30 రేడియో సంగీత సమ్మేళన్ (మద్రాస్ నుండి రిలే) 10–35 రేడియోసంగీతసమ్మేళన్ (మద్రాస్ నుండి రిలే) 11–00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6–45 మంగళగానం 6–50 తుదిప్పాడల్‌గళ్ 7–00 అరుల్‌వాక్కు: 7–05 ఈ మానవ పాట 7–10 నేటి కార్యక్రమ వివరణ 7–15 త. వా. 7–30 చిత్రగానం 8–15 బి. వి. రామన్, బి. వి. లక్ష్మణన్ 9–15 మధురగీతం.

మ॥ 12–30 కీర్తనమాల 1–00 హిందూస్థానీ సంగీతం 1–30 గానమంజరి 1–40 హిం. వా. 1–50 వాతావరణ సూచన 2–00 త. వా. 2–10 ప్రసంగం 2–25 ఎ. ఎస్. గణేశన్ 3–00 ప్రసార సమాప్తి.

3–30 బి ఎలె 5–00 ప్రసారసమాప్తి.

సా॥ 5–30 కె. ఆర్. లక్ష్మి 6–05 ప్రాంతీయ శెయిదిగల్ 6–15 శెయిదికుటియ్యగళ్ 6–20 గ్రామస్థులకు (తమిళం) 7–15 త. వా. 7–30 బి ఎలె 8–30 ఢిల్లీనుండి రిలే 8–45 రేడియో వార్తలు 8–55 విరామ సంగీతం 9–00 ఎస్. ఎల్. గానసరస్వతి 9–30 రేడియో సంగీత్ సమ్మేళన్ మధురమణి అయ్యర్ 11–00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6–40 అం. వా. 6–45 ఎ ఎలె 7–15 సంగీతమంజరి 7–30 గోటువాద్యం 8–15 ఎ ఎలె 9–15 ప్రసార సమాప్తి.

(211.3 మీ. 41.90 మీ)

మ. 10–45 ఆట విడుపు: పిల్లల కార్యక్రమము 11–30 కళారంగం: మహిళాశాల కార్యక్రమము 12–00 హూమాయూన్: కన్నడ కార్యక్రమము 12–30 నూర్యకాంతి (తిరుచ్చినుండి రిలే) 1–00 వాద్యగోష్ఠి 1–40 గీతమంజరి 2–00 మధురగీతం 2–10 పాపామలర్ 3–00 ప్రసారసమాప్తి. 3–30 రేడియో సంగీత్ సమ్మేళన్: ఆలియక్కుడి రామానుజ అయ్యంగార్ 5–00 ప్రసార సమాప్తి.

(211.3 మీ, 60.98 మీ.)

సా॥ 5–30 పాశ్చాత్యసంగీతం 6–05 ఎ ఎలె 6–20 వాతావరణ సూచన స్థానిక ప్రకటనలు 6–30 కార్యక్రమ వివరణ (తమిళం) 6–35 శ్రోతలకోసం పాటలు 7–15 వీణ, సోలోద్వయం. విలయ విద్వాంసులు 7–30 రేడియో సంగీత్ సమ్మేళన్ టి. బృందా, టి. ముక్త 8–55 నేటి ముఖ్యాంశాలు 9–15 బాలలకోసం–చెన్నాభూతం 9–30 లం. కా. 9–45 పాశ్చాత్య సంగీతం 10–35 ప్రసార సమాప్తి

శరావతి ప్రాజెక్టు

ఆరోపణలపై దర్యాప్తు

అనవసరమని మైసూరు ముఖ్యమంత్రి

బెంగుళూరు, అక్టోబరు 31: శరావతి జలవిద్యుత్ ప్రాజెక్టు విషయంలోనచ్చిన ఆరోపణలనుగూర్చి న్యాయమూర్తుల దర్యాప్తు అవసరమని తాము భావించటంలేదని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప నేడిక్కడ పత్రికా ప్రతినిధులకు వెల్లడి చేశారు.

ప్రాజెక్టుకు సంబంధించిన ఫైళ్లను తిరిగేయటంతో ప్రాజెక్టు తాలూకు వాస్తవికాంశాలను శాసనసభకు తెలియజేయటం అవసరమని తమకిప్పుడు అవగతమైందని వారు తెల్పారు. విషయాలన్నిటినీ తెలియజేస్తూ తాము త్వరలో ఒక శ్వేతపత్రాన్ని ప్రకటించనున్నామని వారు చెప్పారు. పత్రికా ప్రతినిధులు ఈ వారం మొదట్లో ఈ ప్రాజెక్టు విషయమై కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖలమంత్రి డా. కె. ఎల్. రావు చేసిన ప్రకటన విషయమై ప్రశ్నించగా ముఖ్యమంత్రి ఈ విషయాలను వెల్లడి చేశారు.

మంత్రివర్గంలోని మంత్రుల సంఖ్యను తగ్గించాలంటూ ప్రజలెందు కంత ఆత్రుత చూపుతున్నారో తమకు అర్థం కావటంలేదని ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప అన్నారు.

కామరాజ్ పథకంపంథ్ సామర్థ్యంగా పనిచేయటానికి ఉద్దేశించినది. మంత్రుల సంఖ్య తగ్గింపు పథకంలోని ఒక భాగం మాత్రమేనని అతిముఖ్యమైన అంశంకానిదని వారన్నారు. మీ మంత్రివర్గం సంఖ్యను తగ్గిస్తారా అని ప్రశ్నించగా జవాబిస్తూ వారు ఈ విషయంలో అంగీకరిస్తే లోపిన చర్యను చేసుకుంటామని, తగ్గించవలసిన అవసరం కనబడితే అలాగే తగ్గిస్తామని తెల్పారు.

ఒరిస్సాలో కలరా

63 మంది మృతి

భువనేశ్వర్, అక్టోబర్ 31: కటక్‌జిల్లా కేంద్రపర, జాజ్‌పూర్ సబ్‌డివిజన్లలో ఉధృతంగా చెలరేగుతున్న కలరా మూలంగా అక్టోబర్ 15 నుంచి 26 వరకు మొత్తం 63 మంది మరణించినట్లు యిక్కడికి అందిన వార్తలనుబట్టి తెలియవచ్చింది.

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజేన్‌మిశ్రా, ఆరోగ్యశాఖ మంత్రి డా. పి. వి. జగన్నాథరావు ఆ సబ్‌డివిజన్లను రేపు దర్శిస్తున్నారు.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, నవంబర్ 1: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

వరంగల్ మార్కెట్ యార్డు	
1. సన్నబియ్యం	64/80
2. దొడ్డుబియ్యం	56/58
3. అక్కుళ్

భారతీయ కార్మికులపై పాకిస్తానీల కాల్పులు

పూంచ్ లో కాల్వనిర్మాణం విరమణ

జమ్ము, అక్టోబరు 31 :

యుద్ధవిరమణ శ్రేణి భారత్ వైపునవున్న బెటర్ నదికి పూంచ్ కాల్వను కలిపేందుకై అరన్నులు పాడవున కొత్త కాల్వను నిర్మిస్తున్న భారతీయ కార్మికులపై నిన్న పాకిస్తానీలు కాల్పులు జరపగా ఒకరు గాయపడినట్లు ఇక్కడకు వార్త చేరింది.

ఐక్యరాజ్యసమితి పరిశీలకులకు ఈ విషయమై ఫిర్యాదు చెయ్యబడింది. వారు అనంతరం పాకిస్తాన్ అధికారులతో సంభాషించారు.

యుద్ధ విరమణ శ్రేణి కిరువైపులకల పరిశీలకులు తిరిగి ఈ విషయమై చర్చించబోతున్నారు.

పాకిస్తానీలు విపరీతంగా కాల్పులు జరుపుతూ వున్నందువల్ల కొత్తకాల్వ నిర్మాణాన్ని భారత కార్మికులు విరమించుకొన్నారు.

ఆనకట్ట నిర్మాణానికి అరోధాలు కల్పించవలదని పాకిస్తానీలను మన అధికారులు లభ్యపర్చించి విఫలులైనారు. ఆ మీదట కొత్తకాల్వ నిర్మాణం సాగించడానికే కాశ్మీర్ ఇంజినీర్లు నిశ్చయించారు.

కొద్దిరోజులక్రితం పాకిస్తానీలు ఆ ఆనకట్టను ధ్వంసం చేసివేయడంవల్ల కాల్వకు నీటి సవ్వలు నిలిచిపోవడమేకాక పూంచ్ కు విద్యుచ్ఛక్తి సరఫరాయం పోయింది.

ఎలక్ట్రికల్ ఇంజినీర్ శ్రీ జియాలాల్ గుప్తా నాయకత్వాన స్వచ్ఛంద కార్మికులలో సుమారుదాదాపు 500 మంది, కొత్తకాల్వనిర్మాణానికి నిన్న ఉదయం ఉపక్రమించారు. కార్మికులను చెదరగొట్టడానికి పాకిస్తానీలు అంతకు ముందు పెద్దపెట్టున కాల్పులు సాగించారు మరికొంత సేపటికి పాకిస్తానీలు కార్మికులపై తిరిగి కాల్పులు జరపగా ఇక నిర్మాణయత్నం విరమించుకోవలసి వచ్చింది.

భారత ప్రభుత్వానికి తోడ్పాటు

పూంచ్ ముస్లిముల సంసిద్ధత

శ్రీనగర్, అక్టోబర్ 31 : జమ్ము రాష్ట్రంలో యుద్ధవిరమణ శ్రేణిని అనుకొని వున్న పూంచ్ జిల్లాలోని బదుగేమంగి యువకులు కాశ్మీర్‌పై పాక్ దురాక్రమణ నిరోధంలో తోడ్పడేందుకు తమ సంసిద్ధతను తెలియజేశారు.

కాశ్మీరుయుద్ధం, జాతీయ మహావిపత్తి అత్యవసర పరిస్థితి ముఖ్యమంత్రి శ్రీ ఘులాం అహ్మద్ దార్ కాశ్మీర్ ప్రభుత్వానికి పై హామీయిచ్చిన రాగిలో అత్యధికులు ముస్లిములు.

సమితిపరిశీలకునిపై పాకిస్తానీల కాల్పులు

జమ్ము, అక్టోబర్ 31 : శ్వేతపతాకం వున్నకొని తటస్థమండలంలో వెడుతున్న ఐక్యరాజ్యసమితి పరిశీలకునిపై పాకిస్తానీలు కాల్పులు జరిపినట్లు ఇక్కడకువార్త అందింది. ఆయనకు దైవికంగా గాయాలు తప్పినవి. పూంచ్ పట్టణంలో ప్రజల చిత్తస్థయిర్యాలు పిమాత్రం సడలలేదు. మరొకమార్గాన నీటి సవ్వలు విడుదలచేసేందుకు రష్యా విద్యుచ్ఛక్తిశాఖ కృషిచేస్తున్నది. జమ్మునుంచి ఒక డీజిల్ ఇంజను పూంచ్ చేరింది. ఒకటి రెండురోజులలో పట్టణానికి తిరిగి విద్యుచ్ఛక్తి అభించగలదని అమకంటున్నారు.

బెటార్ కాల్వకు వెంటనే నీరు

పాక్ అధికారికి టెలిగ్రామ్

న్యూఢిల్లీ, అక్టోబర్ 31 : పూంచ్ విద్యుచ్ఛక్తి కేంద్రానికి నీరు చేరవేసే బెటార్ కాల్వకు తిరిగి నీరు వెంటనే సవ్వలు అయ్యేటట్లు చెయ్యవలసిందని సింధునదీజల వినియోగ ఒప్పందం ప్రకారం నియమితులైన భారత కమిషనర్ శ్రీ హెచ్. సి. కార్లా పాకిస్తాన్‌లోని పాక్ కమిషనర్‌ను టెలిగ్రాంద్వారా కోరారు.

నీటి సవ్వలుయిని నిలిపివెయ్యడం సింధునదీ జల వినియోగ ఒప్పందానికి విరుద్ధమని శ్రీ కార్లా తన టెలిగ్రాములో పేర్కొన్నారు.

వెంటనే నీటిసవ్వలు పునరుద్ధరించకపోయే పక్షంలో పాక్ ఆక్రమిత ప్రాంతంలోని రింకరిపెటాన్ గ్రామంనుంచి యుద్ధవిరమణ శ్రేణి వరకు బెటార్ కాల్వ పరిశీలనకు ఒక బృందాన్ని వెంటనే పంపించవలసిందనికూడా కోరారు. నవంబర్ ఐదవతేదీలోగా పరిశీలన పూర్తికావాలన్నారు. పై ఒప్పందం 8 (4) (2) నిబంధన ననుసరించి ఆ తనిఖీని కోరడమైనది.

పాకిస్తాన్ ప్రత్యారోపణ

రావల్పిండి, అక్టోబర్ 31 : బెటార్ కాల్వగట్టును విధ్వంసం చేశారనే ఆరోపణ నిజంకాదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరుచెప్పినట్లు అన్నారు.

అసలు సంగతులను దేశోక రూపంలో భారత పత్రికలు ప్రకటించినవని ఎదురు ఆరోపణ చేశారు కూడా.

సకాలంలో వర్షాలు లేకపోవడంవల్ల కాల్వ నీటిమట్టం తగ్గిందని అన్నారు.

భారత సైనికులు పొరులదున్నుటు ధరించి పాక్ ప్రాంతంలో ప్రవేశించి పాకిస్తాన్ పంటలకు వినియోగనడే మరొక కాల్వను కలుపుకొన్నారనికూడా చెప్పారు. 25 వ తేదీన పాకిస్తాన్‌వైపు గ్రామస్థులు భారతీయుల అక్రమ చర్యలకు ప్రతిచర్యలు సాగించి ఒక పొలంకు నీరు పెట్టుకొన్నారన్నారు.

ఒకవారంగా బెటార్ లోయలో భారత సైనికులు దురాక్రమణచర్యలు సాగిస్తున్నట్లు ఆయన ఆరోపించారుకూడా.

పెంచిన ధర పెంచివేయు

ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 30: పంచదారదిగుబడి 9 శాతం, అంతకన్న తక్కువ లేక ఎక్కువ ఉన్న చెఱకు ధరను మణుగునకు 12 నయాపైసలు పెంచటానికి భారత ప్రభుత్వం నిశ్చయించింది. అనగా యిప్పుడు 9 శాతం, అంతకన్నా తక్కువగా పంచదార దిగుబడి ఉన్నప్పుడు చెఱకు ప్రాథమిక ధర రు 1.68 ఉంటుంది. ఇదివరలోని ధర రు 1.56. పైస్థాయి దిగుబడిలో దానికి తగినట్టుగా చెఱకు ధరను పెంచుతారు.

పరిశ్రమదార్లకు సరసమైన ధరలకు బెల్లాన్ని లభింపచేయటానికి ప్రభుత్వం బెల్లం అంతర్రాష్ట్ర రవాణాను క్రమబద్ధం చేయదలచింది.

ఈ విషయాలను వెల్లడిచేస్తూ నేటిరాత్రి ఒకప్రకటన వెలువడింది.

ఈ పెంచు ధరలవల్ల చెఱకు సరఫరా విషయంలో చిక్కులుపడే ఫ్యాక్టరీ ప్రాంతాలలో, కొత్త సూత్రం ప్రకారం కనీసధర రు 2 లకు ఎక్కువగా ఉన్నప్పుడు ఈ ఫ్యాక్టరీలు ఇదివరలో నిర్ణయించిన విధంగా మణుగునకు రు. 1.75 గాక రు 2 లు చెల్లించాలని ప్రభుత్వం నిశ్చయించింది.

బెల్లం విషయంలో ప్రభుత్వం పర్మిట్లు లేకుండా బెల్లాన్ని ఒకరాష్ట్రంనుండి మరొక రాష్ట్రానికి పంపటం నిషేధమంటూ భారత రక్షణ నియమాలక్రింద ఒక ఉత్తర్వునిచ్చింది. అప్పటికే బెల్లం ఎగుమతి దిగుమతులకు రాష్ట్రాలు ఉత్తర్వులు చేసుకుని ఉన్నవిషయం తాజా ప్రస్తుత ఉత్తర్వు కొంతగందరగోళం వర్తించదు. కొత్తఏర్పాట్లు పూర్తయ్యేంతవరకు దీనిని వర్తింపజేయరు.

సైగాన్‌లో 42 సంవత్సరాల వయస్సుగల బౌద్ధభిక్షువు దక్షిణ వియత్‌నాం ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా అగ్నిజ్వాలలకు ఆహుతి అవుతూ ఆత్మార్పణ చేసినప్పుడు తీసిన ఫొటో ఇది. ఆత్మార్పణ చేసిన బౌద్ధభిక్షువులలో ఈయన ఏడవవారు. ఈయన పేరు హోదిన్‌వాన్. —యు. పి. ఐ.

అవినీతి నిర్మూలనకు గట్టి చర్యలు

నందా సూచన: రెండేళ్లలో సత్ఫలితాలు సాధించాలని ఉద్యోగులకు ఆదేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 31 :

దేశంలో అవినీతి నిర్మూలనకు గట్టిచర్యలు అవసరమనీ, లంచాలు యిచ్చేవారిని పరిగ్రహించే వారిని వ్యవహరించేటప్పుడు, అలాంటి వ్యక్తులు ఎంత ఉన్నత పదవులలో వున్నప్పటికీ వారిపట్ల మర్యాదచూపటం తగదనీ దేశీయాంగ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా స్పష్టంచేశారు.

రాష్ట్రాలవినీతి నిర్మూలనశాఖలు, కేంద్ర దర్యాప్తు కార్యాలయాధికారులు సమావేశంలో ప్రసంగిస్తూ మంత్రి పై విధంగా చెప్పారు. ఈ విషయంలో ఉత్తమ ఫలితాలు చూపటానికి ఉద్యోగులకు ఆయన రెండుసంవత్సరాలు వ్యవధి యిచ్చారు. ఉద్యోగులు సత్ఫలితాలను సాధించగలిగితేగట్లు వారికి పదవుల్లో సహాయము, సదుపాయాలు కల్పిస్తానని శ్రీ నందా హామీ యిచ్చారు. అవసరమైతే చట్టాలలోని లోపాలను తొలగిస్తాలని గూడా ఆయన చెప్పారు.

అవినీతి ఉద్యోగులను వ్యవహరించేందుకు నిరంతర కృషి కొనసాగవలసి వున్నదంటూ ఆదేశధంగా లంచాలు యిచ్చేవారికి గూడా గట్టి శిక్షపడాలని శ్రీ నందా సూచించారు.

"లంచం యిస్తటంలో ఒక్కొక్కప్పుడు పత్తిడికి లోనుకావటం జరుగుతున్నది. ముఖ్యంగా బీదలు, తమ పనులు పూర్తికావటానికి విధిలేక దానికి లొంగిపోవలసి వస్తున్నది. అయితే ధనవంతులు, సుప్రసిద్ధమైన వ్యాపారసంస్థలు అక్రమ ప్రయోజనాలకోసం పరిపాలనను అవినీతికి లోనుచేస్తున్నారు.

అలాంటి సాంఘిక వ్యతిరేక కార్యకలాపాలను సహించే వీల్లేదు. ప్రభుత్వోద్యోగులను ప్రలోభపరచి అవినీతికి లోగుచేసేవారిని చట్టంలోని సమస్త అధికారాలను వినియోగించి న్యాయస్థానాలకు లాగాలి.' అని దేశీయాంగ మంత్రి సూచించారు,

అవినీతి నిర్మూలను జాతీయ ప్రధానమైన విషయంగా ఆయన పేర్కొన్నారు. తమకు సేవచేయవలసినవారు తమను హింసిస్తున్నట్లు ప్రజలు భావించేటట్లయితే ప్రజాశక్తిని, జాతి నిర్వహించవలసి వున్న అనేక మహాత్కార్యాల వైపు మళ్లించటం సాధ్యంకాదని ఆయన హెచ్చరించారు.

ఇటీవల అవినీతి పెచ్చురేగిందనటంలో ద్వైధీభావం ఉండన్నారు.

ఉద్యోగులలో చాలాభాగం నిజాయితీపరులే నని మంత్రి తెలిపారు. అయినా యీ అవినీతి విస్తృతంగా వ్యాప్తిచెందిందన్నారు.

అధికార సమాచారం వెల్లడి : నందా వివరణ

అధికార సమాచారం బహిర్గతం కావటాన్ని ప్రస్తావించి, ముఖ్యంగా వ్యాపార, పారిశ్రామిక విషయాలు తెలుసుకొన గోరేవారు తమ తమ వ్యవహారాలకు సంబంధించిన ప్రభుత్వపత్రాలూ (ఫైలు) ఏయే దశల్లో వున్నదీ తెలుసుకోటానికి యత్నిస్తారని శ్రీ నందా చెప్పారు.

ఇది మిక్కిలి గర్హనీయమైన అల్యాసమని దానిని గట్టిగా అణచివేయాలనీ సూచించారు.

మదరాసుకు రానున్న మోటారుకారుల జప్తు

పెనాంగ్, అక్టోబర్ 30 ఒకమోటారు కారులో అతినిగూఢంగా దాచిన ఖరీదైన చేతి గడియారాలు బంగారపు గొలుసులు, బంగారపు గాజులను పెనాంగ్ కస్టమ్సు ఉద్యోగులు నేడు స్వాధీనం చేసుకున్నారు. ఇక కొద్దిరోజులోల్లో యీ కారు మదరాసుకు ఓడ ఎక్కించబడుతుందనగా కస్టమ్సు ఉద్యోగులు యీ వస్తువులను పట్టుకున్నారు.

ఈ వస్తువుల విలువ 150 వేల మలయన్ డాలర్లు (225 వేల రూపాయలు) వుంటుందని అంచనావేశారు.

ఈ కారు యజమాని ఎవరైనదీ తెలియలేదు.

ఈ వస్తువులు సుమారు వంద చిన్నచిన్న పొట్లాలుగా కట్టబడి ఉన్నాయి.

చైనా ప్రతిపాదనకు సిరిమావో తిరస్కృతి

అణ్వస్త్ర నిషేధంపై అధినాయకసభ నిష్ప్రయోజనమని సింహళప్రధాని లేఖ

కొలంబో, అక్టోబరు 30 : అణ్వస్త్ర నిషేధము, విధ్వంసనలనుగురించి చర్చించటానికి ప్రభుత్వాల అధినేతల సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్న చైనా ప్రతిపాదన, యీ అస్త్రాలు కలిగివున్న అగ్రరాజ్యాలు, అందులో పాల్గొని, ఆ ప్రతిపాదనను మొత్తంమీద అంగీకరిస్తేనే దానివల్ల ఫలితం వుంటుందని సింహళము, చైనాకు తెలియబరచింది.

సింహళ ప్రధానమంత్రి శ్రీమతి సిరిమావో బండారనాయకే, అక్టోబర్ 9 న, విదేశీ పర్యటనకు బయలుదేరేప్పుడు చైనా ప్రధాన మంత్రి శ్రీ చౌఎన్‌లైకి వ్రాసిన ఒక లేఖలో సింహళం యీ విషయాన్ని తెలియ జరచింది.

శ్రీమతి బండారనాయకే సోవియట్ యూనియన్‌నుంచి తిరిగివస్తున్న రోజున, యీ లేఖను విడుదల చేయటం గమనార్హమని పరిశీలకులు సూచించారు. చైనా ప్రతిపాదనలోని లక్ష్యాల పట్ల హర్షం తెలుపుతూ, అణ్వస్త్ర నిరాయుధీకరణను అగ్రరాజ్యాలు యిప్పుడు అంగీకరించటానికి ఏదైనా అవకాశం వుండే పక్షంలో ప్రపంచశాంతికి ఆ సమావేశం ఎంతో ఉపకరించగలదని సింహళ ప్రధాని తమ లేఖలో పేర్కొన్నారు.

అఖిలభారత వైష్ణవసమాజంవారు "శ్రీ చైతన్య-దినదాన-రఘునాథం" అనే సంస్కృత నాటకాన్ని కలకత్తా సమాజంవారు అక్టోబరు 29 న మద్రాసు మ్యూజియం థియేటరులో ప్రదర్శించారు : ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం సమక్షంలో ఈ నాటక ప్రదర్శనం జరిగింది.

దేశంలో ఆర్థికవ్యవస్థ అంతా సహకార పరిధిలోకి రావాలి

సహకార సప్తాహ సందర్భమున రాష్ట్రపతి, ప్రధానమంత్రి సందేశాలు

మద్రాసు, నవంబరు 1 : సహకారవాలోత్సవాలు దేశంలో సహకారోద్యమానికి తోడ్పడగలవని, ఇంతవరకు సహకారోద్యమ పరిధిలోకి రాకపోయినంటి మన ఆర్థికవ్యవస్థలోని ఇతర శాఖలనుకూడా ఈ పరిధిలోకి తేగలవని విశ్వసిస్తున్నట్లు సహకారసప్తాహ సందర్భముగా ఇచ్చిన సందేశములో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు.

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ తమ సందేశములో సహకారపద్ధతి ప్రజాప్రభుత్వ నిర్మాణానికై చిరకాలంక్రిందటనే మనం దీక్షపహించామనీ ఆ ఆశయసిద్ధికై మనం కృషిచేయాలని అన్నారు.

ఆ దర్శమును ఆమోదిస్తే చాలదని, ఆ ఆదర్శాన్ని ఆచరణయోగ్యమైన విషయంగా మార్చడానికి యత్నించాలి అని కూడా శ్రీ నెహ్రూ చెప్పారు.

రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ సందేశములో ఇలావుంది :

"భారత జాతీయ సహకారసంఘం నవంబరు 2 వ తేదీనుంచి దేశవ్యాప్తంగా సహకార సప్తాహం జరుపనున్నట్లు తెలుసుకొని ఆనందించాను. మనదేశంలో సహకార కృషికి అపరిమితమైన అవకాశాలు వున్నాయి. సహకార వారోత్సవాలు దేశంలో సహకారోద్యమ వ్యాప్తికి తోడ్పడగలవనీ, ఇంతవరకూ సహకారోద్యమ పరిధిలోకి రాకపోయినంటి మన ఆర్థిక వ్యవస్థలోని ఇతర శాఖలను కూడా ఈ పరిధిలోకి తేగలవనీ విశ్వసిస్తున్నాను."

ప్రధానమంత్రి సందేశం :

"భారత దేశంలో సహకారోద్యమం, దాని మార్గంలో హెచ్చుతగ్గులున్నప్పటికీ, నిజమైన అభివృద్ధిని సాధిస్తున్నది. ఇది నాకు రష్యా పాయకము, ఏలన నా దృష్టిలో, సహకారపద్ధతి ఆ దర్శంగానూ, ఆ చరణ సాధ్యమైన ఆశయంగానూ రెండు విధాల కూడా మహా వాంఛనీయమైనది. సంపాదనా శాలియయిన మన సంఘంలో కొన్ని సుగుణాలు వున్నవి, కాని దానిలో అనేకమైన లోపాలు కూడా వున్నవి. అది సంఘంలో అవమార్గాలను ప్రోత్సహిస్తుంది. దాని కాలం అయిపోయింది, సహకారపద్ధతి యీ కాలావసరాలకు యెక్కువ అనుగుణమైనది. వర్గాలమధ్య, వ్యక్తులమధ్య, జాతులమధ్య పట్టుదలలు తగ్గించుటకూ, న్యాయతరమైన పంపిణీ జరుగుటకూ కూడ మార్గగామి కాగలదు.

"సహకారపద్ధతి ప్రజాప్రభుత్వ నిర్మాణానికై చిరకాలం క్రిందటనే మనం దీక్షపహించాము ఆ ఆశయసిద్ధికై మనం కృషి సల్పాలి. ఇందుకు కేవలం ఆ ఆదర్శాన్ని ఆమోదిస్తే చాలదు, ఆ ఆదర్శాన్ని ఆచరణయోగ్యమైన విషయంగా మార్చడానికి యత్నించాలి. సహకారోద్యమ సాఫల్యానికి, నేడు మనం జీవించే సంపాదనశాలియైన సంఘంలోని మనుష్యులకంటె కొంత ఉన్నతప్రమాణం గలవారు అవసరం.

"ఏప్రిల్ నవంబరు ప్రారంభంలో జరుగగల సహకార వారోత్సవం సందర్భంగా, దేశ సహకారోద్యమానికి నా శుభాకాంక్షలను పంపుతున్నాను."

శ్రీ వి. టి. కృష్ణమాచారి

భారత జాతీయ సహకారసంఘం అధ్యక్షుడు శ్రీ వి. టి. కృష్ణమాచారి సందేశంలో ఇలా చెప్పారు: "సహకారోద్యమానికి సంవత్సర ప్రణాళికలలో చేర్చిన సాంఘిక, ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలకిమధ్య సన్నిహిత సంబంధం వుంది. ఈ కార్యక్రమాల ఆచరణలో సాధ్యమైనంత ఎక్కువగా సహకారసూత్రాన్ని అవలంబించడం, సమస్త జీవనరంగాలను స్పృశించగల సహకార సమాజవ్యవస్థ పథకాన్ని రూపొందించడమే మన జాతీయ విధానం.

"సహకారోద్యమం శీఘ్రగతిని పెంపొందుతూ మారుతున్నఅవసరాలకు అనుగుణ్యంగా విస్తృతి చెందుతున్నది. ఇప్పుడు ప్రాథమిక సహకార సంఘాలలో 34.5 మిలియన్ల మందికిపైగా సభ్యులు చేరారు. నిర్వహణధనం రు. 1,300 కోట్లకుపైగా వుంది. మార్కెటింగ్ సంఘాలు, ప్రాసెసింగ్ సంఘాలు, చెరకు సహకారసంఘాలు, పారిశ్రామిక సహకార సంఘాలు మొదలైన కొత్తతరహా ప్రాథమిక, కేంద్రసంఘాలు అధికసంఖ్యలో నెలకొల్పబడుతున్నాయి. అత్యవసర పదార్థాల ధరలను అదుపులో పెట్టడానికి 50,000 అంతకు ఎక్కువజనాభాగల పట్టణాలలోనూ, పారిశ్రామిక యూనిట్లలోనూ టోకు, ప్రాథమిక విక్రయాలకార్లు సంఘాలకు ప్రభుత్వం ఆర్థికసహాయం, ఇంకా ఇతర సదుపాయాలు కల్పిస్తున్నది. గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక, బహుళార్థ సాధక, మార్కెటింగ్ సంఘాలద్వారా వినియోగవస్తువుల పంపిణీ కొరకు ఒక సరియైన పథకంకూడా వుంది.

"ముఖ్యమైన శాఖా కార్యక్రమాలను సమర్థవంతంగాను, నిజాయితీగాను నిర్వహించవలసిన ప్రాథమికబాధ్యత రాష్ట్రంలోని అనధికార కార్యకర్తలపై వుంటుంది. ప్రతిపోటకూడా నూతన కార్యకర్తలు ఈ ఉద్యమానికి ఆకర్షితులు కాగలరనీ ఉద్యమ నాణ్యతను పెంపొందించడానికి తీవ్రప్రయత్నాలు సాగించగలరనీ విశ్వసిస్తున్నాను."

తుపానులో చిక్కిన లంక జాలరులు

నాలుగు రోజులకు ఒంగోలుతీరం చేరిక

(స్వకీయ ప్రతినిధి)

ఒంగోలు, అక్టోబరు 30 : లంకకు వెళ్లిన అరుగురు జాలరులు ఒక పడవమీద గడిచిన 24 వ తేదీన ఇక్కడకు సమీపంలో వున్న కనుపర్తి సముద్ర తీరానికి కొట్టుకు వచ్చారు. వీరు ఆహారం లేకుండా నాలుగు రోజులు సముద్రంలో కొట్టుకుపోయి. ఇక్కడ ఒడ్డున పట్టారు.

అక్టోబరు 21 న లంకలో జాలరులతో వున్న లొమ్మది పడవలు సముద్రంలో చేపలు పట్టడానికి బయలుదేరినవి. అంతలో వచ్చిన తుపానులో వారు చిక్కుకున్నారు. వీరిలో అరుగురు మాత్రం ఇక్కడకు కొట్టుకువచ్చారు. కనుపర్తి ముదునబు వారికి వస్త్రాలు ఇచ్చి, తిండి పెట్టారు. వారు ఇంకా కనుపర్తిలో వున్నారు. ఒంగోలు తాసిల్దారు శ్రీ ఎం. వి. సుబ్బారావు వీరి విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశారు. సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ వి. రాజశేఖరరెడ్డి వీరివిషయం దర్యాప్తు చేస్తున్నారు.

దించడానికి దీక్షాసక్తులతో యత్నాలు జరగగలవనీ విశ్వసిస్తున్నాను.

శాంతియుత సాధనాలద్వారా విభేదాలను పరిష్కరించుకోవాలనే నాగరిక సమాజసూత్రాలు పట్ల విశ్వాసాన్ని ప్రకటింపజేస్తూ ప్రతి భారతపౌరునినుంచి ప్రతిజ్ఞ తీసుకునే ఉద్యమంలో సహాయపడవలసింగిగా సహకార కార్యకర్తలందరికి విజ్ఞప్తి చేస్తున్నాను. సహకారోద్యమ ప్రాథమికసూత్రాల (దక్షత, సాంఘిక బాధ్యత)కు ఇది అనుగుణమైనది.

ఈవారంలో జరిగే ఉత్సవాల ఫలితంగా సహకార కార్యకర్తలు, వారి ముందున్న జటిలమైన కార్యభారాలు వహించడానికి ఇతోధికోత్సాహాన్నీ, శక్తినీ సాంతగంరని విశ్వసిస్తున్నాను."

కృతజ్ఞత

మా మాతామహి శ్రీమతి కాశీనాథుని రామాయమ్మగారు శివసాయుజ్యమును పొందిన సందర్భములో మిత్రులు, బంధువులు అనేకమంది సానుభూతి సందేశములను పంపారు. వారందరికీ కృతజ్ఞత తెలుపుకొనుచున్నాము.

ఇట్లు

శివలెంక రాధాకృష్ణ.
శివలెంక నాగేశ్వరరావు.



వంటచేయడం ఆనందమయము అయ్యేందుకు

కాల్ గ్యాస్ మంచి సాధనం

— గృహిణులకు వరప్రసాదము

ఇంటివద్దనే తెచ్చియిచ్చే డిపోల్ట్ గాదు. మీ అర్డర్లు పంపండి.

CALGAS
A CALTEX PRODUCT

కాల్ గ్యాస్ వంట యింటిలో పెట్టించి, వంటచేయడం ఎంత ఆనందమయమైనదో తెలిసికొండి. కాల్ గ్యాస్ వడడం బహు సులభం... క్షణంలో అంటుకొంటుంది... మరుక్షణంలోనే వేడి యిచ్చి... వంటచేసే కాలమును గంటలకొద్ది తగ్గిస్తుంది... పైగా యిది గంటలకొలది మండవలసిన అవసరం లేదు. అందుచేత యిది పొదుపైన సాధనంకూడా. కాల్ గ్యాస్ శుభ్రమైనది... మసివుండదు. పొగవుండదు... పాత్రలు కడగడంలో కష్టం వుండదు

కాల్ గ్యాస్ సురక్షితమైనది కాల్ గ్యాస్, గ్యాస్ పొవుటకుగాని, పొరపాటు వాడుటకుగాని నీలులేకుండా మీకు సురక్షితముగా ప్రత్యేక సురక్షితమైన సమూతలుగల ఉక్కు సిలిండర్లనుండి వస్తుంది. అంటే మీరు నిర్భయంగా వంట చేయవచ్చునన్న మాట.



సోల్ డిస్ట్రిబ్యూటర్ : ఈస్ట్ కోస్ట్ గ్యాస్ కంపెనీ విశాఖపట్నము.

బ్రాంచి ఆఫీసు : మెసర్స్. ఈస్ట్ కోస్ట్ గ్యాస్ కంపెనీ, 48/9/5, కో ఆపరేటివ్ కాలనీ, విశాఖపట్నం-4. విశాఖపట్నం ఏజెంటు మెసర్స్. ముప్పిడి ఆటోమొబైల్స్, నూర్యాబాగ్, విశాఖపట్నం-2. ఫోన్ : 879 విజయవాడ ఏజెంటు: మెసర్స్. విజయవాడ గ్యాస్ కంపెనీ, ప్రకాశంరోడ్, గవర్నరుపేట సెంటర్, విజయవాడ-2. ఫోన్: 2411. మద్రాస్ ఏజెంటు: మెసర్స్. మద్రాస్ సిలిండర్ గ్యాస్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, 37, తిరువెంకటంవీధి, మద్రాసు-28. ఫోన్: 71853-74448 మరియు కోయిమెరా అనెక్సీ,వాల్టాస్‌రోడ్,మద్రాస్-2. ఫోన్: 82882-82883 మేనేజింగ్ డైరెక్టర్-రామనాథన్ కృష్ణన్. గుంటూరు, కాకినాడలోకూడా మేము త్వరలో డిస్ట్రిబ్యూషన్ ప్రారంభించుచున్నాము.

CAL.GAS.G.2.63

గంటల కుదురాటగం
శ్రీ శోభకృత్సామ సం॥ అధిక కార్తిక
బహుళ పాడ్యమి
1962 సం॥ నవంబరు 2 శనివారం
శ॥ పాడ్యమి ప॥ 3-32; భరణి
ప॥ 1-35; వర్జ్యం రా॥ 12-5 ల
1-29 కు.
బ॥ విదియ నవంబరు 3 ఆదివారం
ఆ॥ విదియ ప॥ 11-47; కృత్తిక
ప॥ 10-36; వర్జ్యం రా॥ 12-48 ల
2-13 కు.

ఆంధ్రపత్రిక
శ్రీ శోభకృత్సామ సం॥ అధిక కార్తిక
బహుళ పాడ్యమి
శనివారం

పాక్ దురంతం

ఎడతెరపిలేకుండా యొనరించిన
నరవర యత్నమును తన మనంబునకుం దా
నొరులకు నవి సేయకునికి
పరియాలము పరమధర్మపథములకెల్లన్.
(మహాభారతము)

ఏదోరకంగా కాశ్మీర్‌లో కల్లోలం తెచ్చిపెట్టడానికే పాకిస్తాన్ కృతనిశ్చయమై ఉన్నట్లు ఇటీవల ఉధృతంగా సాగిస్తున్న విద్రోహ చర్యల మూలంగా స్పష్టపడిపోయింది. ఈ విద్రోహ చర్యలలో తాజాది, ఘోరాతి ఘోరమైనది, పూంఛ్ జల విద్యుత్ కేంద్రానికి నీరు సరఫరాచేసే బెటార్ నది మళ్ళింపు గట్టుకు గండికొట్టడం. ఈ దురంతానికి పాల్పడ్డది ఆజాద్ కాశ్మీరీలేనని పాకిస్తాన్ స్థానికనేనా, సమితి పరిశీలకుల ముందు ధృవపరచడం కూడా జరిగింది. అదంతా అబద్ధమని, పాక్ రేడియో, పాకిస్తాన్ ప్రభుత్వ వర్గాలు తరువాత ఖండించడం చూస్తే, తప్పడు ప్రచారంతో దోషాన్ని కప్పిపుచ్చుకోడానికే చేస్తున్న ప్రయత్నమేనని ఎవరికైనా బోధపడుతుంది.

పూంఛ్ జలవిద్యుత్కేంద్రం కాల్వకు నీరు రాకుండా తమ భూభాగంలో ఉన్న బెటార్ నదిగట్టుకు గండికొట్టింది ఆజాద్ కాశ్మీరీలు కాకపోతే, ఆవిద్రోహం ఎవరివల్ల జరిగిందో ఎందుకు చెప్పలేరు? వర్షాలు లేక కాల్వకు నీరు రాలేదని బుకాయిస్తే సరిపోతుందని అనుకున్నారా? గండిపడిందో లేదో చూడటానికి, గండిపడితే బాగు చేయడానికి కాశ్మీరీ ఇంజనీర్లను, కార్మికులను రానివ్వకుండా కాల్పులు సాగించిన వారిలో ఒకరిని పంపడంవల్ల, ఆఖరికి సమితి పరిశీలకులను కూడా కాల్పులకు గురిచేయడంవల్ల, పాకిస్తాన్ దుష్కృత్యం దానంతటదే బయటపడింది. పై పెచ్చు పూంఛ్ జలవిద్యుత్ కేంద్రం కాల్వను, బెటార్ నదితో కలుపుతూ భారత్‌కు చెందిన కాశ్మీర్ ప్రాంతంలో అరమైలు పొడుగున కాల్వ త్రవ్వడానికి వెళ్లిన వారిపై కూడా పాకిస్తాన్ సైన్యం కాల్పులు జరిపిందంటే, ఏమైనా సరే పూంఛ్ కాల్వకు నీరు అందకుండా చేయాలనే పాకిస్తాన్ దురాలోచన.

సింధునదీజలాల విషయంలో భారత పాకిస్తాన్ లుకుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం, పూంఛ్ జలవిద్యుత్కేంద్రం కాల్వకు బెటార్ నదినుంచి నీరు సరఫరా అవుతోంది. ప్రస్తుత ప్రాజెక్టులకు నీరు సరఫరా కాకుండా, ఉభయ దేశాలలో ఏదీ ఆటంకం కల్పించడానికి వీలులేదు. ఇప్పుడు పాకిస్తాన్ చేసిన ఈపనివల్ల, సింధునదీ జలాల ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లయింది. భారతప్రభుత్వ హెచ్చరికను పాటించి పాకిస్తాన్ ఎంతవరకు తనతప్పు దిద్దుకుని దారికివస్తుందో, భారత ప్రతీకారచర్యకు దిగవలసివచ్చి ఒప్పందంపూర్తిగాభగ్నమైపోకమునుపే, సింధునదీ జలాల కమీషన్ తన కర్తవ్యాన్ని నిర్వహిస్తూ త్వరపడి ఎలాంటి చర్య తీసుకోగలదో కొద్ది రోజుల్లోగాని తెలియదు.

ఏమైనా పాకిస్తాన్ ప్రస్తుత ధోరణినిబట్టి, ఈ విద్రోహ చర్యల తాత్పర్యం కేవలం ఉద్రిక్తతను రెచ్చగొట్టడం మాత్రమేకాదు. నెలల తరబడి పెంచుకుంటూ వచ్చిన ఉద్రిక్తత ఇప్పుడు చరమస్థాయికి వచ్చిందిగాబట్టి, అది తమపైనే బెడిసికొట్టకుండా ఉండాలంటే, కాశ్మీర్‌లో ఏదో చేయాలి అందుకే ఆజాద్ కాశ్మీరీలు యుద్ధవిరమణ సరిహద్దు ఉల్లంఘిస్తే తప్పలేదంటూ, పాకిస్తాన్ కాశ్మీర్ వ్యవహారాల మంత్రి హబీబుల్లా ప్రేరేపించారు; యుద్ధవిరమణ సరిహద్దు శాశ్వతంగా పాటించాల్సిన సరిహద్దేమీకాదని పాక్ విదేశాంగ మంత్రి భుట్టో ఆ ప్రేరేపణకు ఊతం ఇచ్చారు; ఈలోగా చొక్కానాట్ గ్రామంపై భారత్ దురాక్రమణ సాగిస్తున్నదంటూ గండ్రగోళం రేపారు. ఇప్పుడు ఇంతో అడుగు ముందుకువెళ్లి, బెటార్‌లోయలో యుద్ధ విరమణ సరిహద్దువద్ద ఆజాద్ కాశ్మీరీ పోలీసులకు భారత సైన్యానికి సంఘర్షణ జరిగినట్లు పాక్ రేడియో ఒక కట్టుకథ అల్లింది. ఈ దుష్ప్రచారం యొక్క ఉద్దేశ్యం ఆజాద్ కాశ్మీరీలను అక్రమ చర్యలకు పురికొల్పాలని, భారత సైన్యాన్ని కవ్వించి రంగంలోకి దింపాలని కాక మరేమీకాదు.

భారత ప్రభుత్వం ఇలాంటి కవ్వింపులకులొంగదు; విద్రోహ చర్యలకు కంగారు పడబోదు ఈ నిశ్చలత్వం వల్ల మరింత రంగవెఱ్ఱులెత్తి పాకిస్తాన్ పెద్ద పెట్టున పిచ్చిపనులకు దిగితే, కొంపతో తలుగోక్కున్నదమే అవుతుంది. ఆజాద్ కాశ్మీరీ పోరులుగాని, లేదా వారికి అండగా పాకిస్తాన్ సైన్యాలుగాని బాధ్యతారాహిత్యంగా యుద్ధవిరమణ సరిహద్దును ఉల్లంఘిస్తే, ఎదురుదెబ్బతప్పదు. ఒకవైపు సైన్యాన్ను, మరోవైపు పాకిస్తాన్‌ను ఎదుర్కోలేక భారత జేగం భయపడి కాశ్మీర్‌ను తమకు కట్టబెడుతుందనుకోవడం కల్ల. పైగా ఈ సారి కాశ్మీర్‌లో సంఘర్షణ చెలరేగినట్లయితే అది కేవలం కాశ్మీర్‌కు మాత్రమే పరిమితం కాబోదని ఇటు తూర్పుపాకిస్తాన్‌ను, అటు పశ్చిమ పాకిస్తాన్‌కు యుద్ధ జ్వాలలు అవరించి తీరుతాయని లోగడ శ్రీనెహ్రూ చేసిన హెచ్చరికను పాకిస్తాన్ గుర్తుకు తెచ్చుకోవడం మంచిది.

సముద్రప్రయాణంలో తిండిలేక 9 మంది దుర్మరణం

కొలంబో, అక్టోబరు 31: సముద్రంలో ప్రయాణిస్తూ, 16 రోజులపాటు వరదారి తెన్నూ లేకుండా కొట్టుకుపోయినందుకు తిండిలేని 4 గురు ఆడవాళ్ళు, ఇద్దరుపిల్లలు సహా 9 మంది మార్షియన్‌లు చనిపోయారు.

మార్షియుల రాజధానికి వెళ్లవలసిన ఈ పడవ సముద్రంలో గల్లంతైంది. చివరకు సముద్రం పాలైన మరో 11 మంది జర్మన్‌నౌక ఒకటి సముద్రంలోస్తాలో లక్షింట సుమత్రాలోని మెదాన్‌కు చేర్చింది. అక్కడి నుంచి ఒక బ్రిటిష్‌నౌకలో వారు కొలంబోకు వచ్చారు. త్వరలో మార్షియులకు వెళతారు.

గుంటూరుజిల్లాలో ముడుగు కాల్వల అదుపు

చీరాల సభలో కలెక్టరుకు విజ్ఞప్తి: వరదలవల్ల కల్గిననష్టం వివరాలు

గుంటూరు, అక్టోబర్ 31:—ఇటీవలి వరదలవల్ల గుంటూరు జిల్లాలో ముఖ్యంగా పరిస్థితి పెద్దగా దెబ్బతిన్నది. బాపట్ల తాలూకాలో 80 వేల ఎకరాలు, రేపల్లె తాలూకాలో 10 వేల ఎకరాలు, తెనాలి తాలూకాలో 6 వేల ఎకరాలు వరిపైరు దెబ్బతిన్నదని కలెక్టరు శ్రీ శ్రీనివాసాచారి మొన్న పత్రికా విలేఖరులకు తెల్పారు.

కాలువను కంట్రోలు చేసేందుకు శ్రద్ధ వహించి కృషి చేయుటం అవసరమని నిన్న చీరాలలో జరిగిన అధికార అనధికారుల సమావేశములో పలువురు ప్రజా ప్రతినిధులు నొక్కి వక్కాణించారు.

ఈ అధికార అనధికారుల సమావేశానికి కలెక్టరు శ్రీ శ్రీనివాసాచారి అధ్యక్షత వహించారు.

"ప్రభుత్వము ఒక్క ఇరిగేషన్ సమస్యనే పట్టించుకున్నది. ముడుగు కాల్వలవల్ల కల్గే నష్టాలకు విషయాన్ని నిర్లక్ష్యం చేసింది. తగు చర్యలు వెంటనే తీసుకోనకపోతే నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రాంతములో, ప్రాజెక్టు పూర్తి అయిన తరువాత కూడా ముడుగు కాల్వలు ఒక సమస్యగానే వుంటాయి. ప్రతి సంవత్సరము వరదొచ్చినప్పుడు సంవత్సరమేగాని, వాటిపై చర్య తీసుకోబడటములేదు. ఈ వరదల సమస్య 75 శాతము మనుష్యకృతమే. నేటి ఈ దుస్థితికి, పెద్దగా డబ్బు దుబారా కావడానికి అధికారుల నిర్లక్ష్యము కూడా కారణము." అన్ని ప్రజా ప్రతినిధులు ఈ సమావేశములో చెప్పారు.

శ్రీయుతులు వెంకటస్వామి, పి. వెంకటరావు, చేబ్రోలు వేణుకేశీశ్వర్లు, ఉపేంద్ర గుప్త, పి. సాంబయ్య, కె. ఎస్. కృష్ణమూర్తి గారు దీర్ఘకాలిక, స్వల్పకాలిక సహాయ కార్యక్రమాలను సూచిస్తూ, విజ్ఞాపన పత్రాలను కలెక్టరుకు సమర్పించారు. కలెక్టరు ఆ విజ్ఞాపన పత్రాలలోని అంశాలను గుర్తు వ్రాసుకున్నారు.

కలెక్టరు పత్రికా విలేఖరులతో ఇలా చెప్పారు: "మెట్ట తాలూకాలలో పొగాకు, మిరప, వేరుశనగలాంటి డబ్బు పైర్లకు ఈ వర్షాలు మేలుజేశాయి. బాపట్ల తాలూకాలో పొగాకు నారుకు ఈ వర్షాలు చాలా ప్రయోజనకరమైనవని. ఒంగోలులో నీటికాలవ మెరుగైనది. బాపట్ల తాలూకాలో వల్లూరు ప్రాంతాలన్నీ మునిగిపోయాయి. వల్లూరు ప్రాంతాలన్నీ జలమయంగా కన్పిస్తున్నవి. వల్లూరు ప్రాంతం నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేరడానికి పడవలు వినియోగించడమైనది. వరదల వల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో సహాయచర్యలు తీసుకోబడుతున్నవి. ఉచితంగా భోజనము పెట్టే కేంద్రాలు ప్రారంభించబడినవి. చిలకలూరిపేట, అదితర చోట్ల చిన్న వంతెనలు కొట్టుకుపోయినవి.

భట్టిప్రోలు, తుంగభద్ర, నగరం ముడుగు కాల్వలను బాగుపరచే పనిని వెంటనే చేపట్టాలి."

కలెక్టరు రెండు మూడు రోజులలో జిల్లా అధికార్ల సమావేశాన్ని జరుపుతున్నారు. అప్పుడు వరదలవల్ల జిల్లాలో ఎంత నష్టము సంభవించినదీ ఖచ్చితంగా నిర్ణయం చేయడము జరుగుతుంది. (స్వ. ని.)

బాపట్లలో

గుంటూరు, అక్టోబరు 31: బాపట్ల తాలూకాలో వరదనీటి ప్రవాహం తగ్గుముఖం పట్టింది. రెండు రోజుల్రితం వరదనీటి నట్టం పొలాలను పూర్తిగా ముంచివేసింది. నాటిమీద రెండడుగుల ఎత్తున నీరు ప్రవహించింది. నేటి ఉదయం నీటి నట్టం పొలాలకు రెండడుగుల దిగువన ఉన్నది. ఎక్కడ చూసినా పెద్దపెద్ద నీటి మడుగులు కన్పిస్తున్నాయి. పొన్నూరు, బాపట్ల మధ్య బస్సు లాకపోలు యధావిధిగా జరుగుతున్నాయి. కాని ఇంకా మూడుచోట్ల రోడ్డుమీద మోకాలు లోతు నీరు నిలబడి ఉన్నది.

చీరాలనుండి కరంచేను, పర్చూరు ల మీదుగా చిలకలూరిపేటకుపోయే రోడ్డుపై రాకపోకలింకా జరగటంలేదు. చిలకలూరిపేట, కరంచేడుమధ్య రోడ్డు కాస్త ప్రయాణాలకు వీలుగానే ఉన్నది. అయితే ఒకచోట 200 గజాలదూరంవరకు జీవులు, చిన్నకార్లు, వెళ్ళలేని స్థితిలో ఉన్నది. ప్రతిచోటా ప్రజలు రెస్క్యూ, పబ్లిక్‌వర్క్స్ శాఖాధికారులను కలుసుకుని తమ నిజాన్నులు తేనుకోవటానికి ఆత్రపడుతున్నారు.

క్రింటేడు వరదలు తెచ్చిపెట్టిన నష్టంనుండి రైతులింకా కోలుకోనేలేదు మళ్ళా ఇంటిలో వరదలు వచ్చిపడ్డాయి.

ఆంధ్రపత్రిక విలేఖరి బాపట్ల తాలూకాలో వరదలు సంభవించిన ప్రాంతాలను పర్యటించివచ్చారు. ప్రభుత్వం వరదను నివారించే సమస్యను గురించి ఇంతవరకు తీవ్రంగా ఆలోచించలేదని తెలుస్తున్నది. రైతులకు బురాలు, పన్నుల మినహాయింపులు యిస్తేనువల్ల లాభంలేదని, వరదబాధలకిరుగట్టే శాశ్వత చర్యలను తీసుకోవటం అవసరమని ఇప్పుడు అధికారులకు తెలిసివచ్చింది. వరదనివారణ సమస్యలను గురించి పరిశీలించి చేయటానికి ప్రత్యేక వరద నివారణ సంఘాన్ని ఏర్పాటు చేయవలసి యున్నది.

కృష్ణాజిల్లా కేంద్ర అనుమతి అభివృద్ధి

10 వేల యాపాయలు మంజూరు

బందరు, అక్టోబర్ 31: బందరులోని జిల్లా ప్రధాన ఆసుపత్రి ఆపరేషను థియేటరు ఎయిర్ కండిషను చేసేందుకు రు 5000 లు, ఒకవార్డునుండి మరోవార్డుకు సుళువు ఇంటరు టెలిఫోను పెట్టేందుకు రు 2500 లు, పరిశుభ్రత మంజూరుచేస్తూ కృష్ణాజిల్లా పంచాయతీ సంక్షేమసమితి కమిటీ, అధ్యక్షులు శ్రీ కె. సుబ్రమణ్యం (కలెక్టరు) అధ్యక్షతను సమావేశమై నిర్ణయించింది.

బందరులోని జిల్లాకేంద్ర ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం 3 ఏండ్లకు పైగా సమావేశములు జరపలేదు.

పూర్వ కమిటీ సభ్యులను ఆహ్వానించి కలెక్టరు శ్రీ కె. సుబ్రమణ్యం, తమ కార్యాలయములో ఈ మధ్యను సమావేశం ఏర్పాటు చేసారు. మూడేళ్లు అనంతరం జరిగిన ఈ ప్రథమ సమావేశములో ఎట్టి నిర్ణయాలు చేయకపోయినా, అనుమతి (బందరు)లో రోగులకు సమిష్టి భోజనశాల (కమ్యూనిటీపోల్) నిర్మించాలన్న యోచన చర్చకు వచ్చిందని, ఇంకా ఇతర అభివృద్ధి పనులకు సంపన్నుల నుండి 'విరి' సేకరణకుకూడా కొన్ని సూచనలు సభ్యులు చేశారని తెలుస్తున్నది.

గుజరాతీ సమస్యలు:

కొత్తరాజధాని ఏర్పాటుపై వివిధ వర్గాల వ్యతిరేకత

గుజరాత్ కొత్త రాజధాని (గాంధినగర్) నిర్మాణం (శ్రీజవ్వంతరాయ్ మెహతా నాయకత్వాన ఏర్పడిన కొత్త ప్రభుత్వానికి ఒక పెద్ద "తలనొప్పి"గా పరిణమించే సూచనలు కనిపిస్తున్నాయి. కొంతకాలంగా అడుగున పడివున్న ఈ సమస్య ఇటీవల శాసన సభలో పబ్లిక్ వర్క్స్ ఉపమంత్రి బహదూర్ భాయ్ పటేల్ చేసిన ఒక ప్రకటనతో పైకి వచ్చింది. కొత్త రాజధానికి నిర్దేశించిన 25 చదరపు మైళ్ల ప్రదేశంలో చాలా భాగాన్ని నూనె, సహజ వాయువు వినియోగపరిశ్రమల సంఘం అప్పగించిందని ఆయన తెలియజేశారు.

దానిపైన రాష్ట్రంలోని దక్షిణ పక్కాలవారూ, వామపక్షాలవారూ కూడా 30 కోట్ల రూపాయలు ఖర్చుతో కూడిన ఈ పనికి ఇప్పుడేమంత అవసరం వచ్చిందని విమర్శ ప్రారంభించారు. నూతన మహా గుజరాత్ జనతా పరిషత్తు నాయకుడు ఇందూల్ యాజ్ఞిక్, ప్రభుత్వం ఈ రాజధాని నిర్మాణోద్దేశాన్ని విరమించుకొనకపోతే బలమైన ఆందోళన ప్రారంభిస్తామని హెచ్చరించారు. పెద్ద ఖర్చుతో కూడిన ఈ నగర నిర్మాణానికి పూనుకుంటే పనికి వచ్చే సాధన సంపద ఎంతో దానికి వినియోగం అయిపోతుందని శ్రీ యాజ్ఞిక్ భయం. అంచనా వేసిన ఖర్చు 30 కోట్లలో 10 కోట్లు మాత్రమే రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంక్రింద బయటినుంచి వస్తుంది. మిగతా 20 కోట్లూ పన్నులు పెంచడం ద్వారానో, లేక అప్పు చేయటం ద్వారానో సమకూర్చుకోవలసి ఉంటుంది. ఇటువంటి పని ప్రారంభించటంవల్ల ముఖ్యమయిన నీటి వనరు నిర్మాణ కార్యక్రమాలు కుంటుపడతాయి. పైగా 15 మైళ్ళు దూరాన ఉండే కొత్త రాజధానికి అహమ్మదాబాదునుంచి జనం రాక పోకలు ఒక సమస్య అవుతుంది. ఇది దూరం మీద కొత్త రాజధాని నిర్మాణానికి వ్యతిరేకులైన వామపక్షస్థుల వాదం.

రాజధాని మారిపోతే అహమ్మదాబాదులో బాగా పెరిగిన స్థలాల ధరలు పడిపోతాయనీ, ఆ నగరం ప్రాధాన్యం తగ్గిపోతుందనీ మంత్రులూ, ప్రభుత్వోద్యోగులూ అందుబాటులో లేకుండా పోతారనీ జనసంఘం మొదలైన కుడి పక్షాలవారు ఈ కొత్త రాజధాని నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నారు.

అయితే ప్రభుత్వం మాత్రం వెనక్కి తగ్గేటట్లు లేదు. ముఖ్యమంత్రి బలవంత రాయ్ మెహతా తమధ్య ఒకచోట మాట్లాడుతూ, కొత్త రాజధాని రాష్ట్రానికి చాలా అవసరమూ, ప్రయోజనకరమూ అన్నారు. ఇటువంటి విషయాలలో రాజకీయ ఒత్తిడులు, ప్రతికూల ప్రదర్శనలూ, ఆందోళనలూ పని చేయవనీ, ఆర్థిక సాంఘిక ప్రయోజనాలూ, రాష్ట్ర భవిష్యత్తూ దృష్ట్యా నిర్ణయాలు చేయవలసి ఉంటుందనీ కూడా ఆయన అన్నారు. రాజధాని మార్పువల్ల అహమ్మదాబాదు ప్రాధాన్యం పోతుందనటం సరిపోస్పదమనీ, గుజరాత్‌లోనేకాక, యావద్భారతంలోనూ కూడా ఆ నగరానికి ఒక విశిష్ట స్థానం ఉన్నదనీ, అది ఎన్నటికీ పోదనీ ఆయన అన్నారు.

అసలు ఈ కొత్త రాజధాని నిర్మాణోద్దేశం గుజరాత్ రాష్ట్రం ఏర్పడకముందే జరిగింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి ముఖ్యమంత్రి శ్రీ జీవరాజ్ మెహతా ఆధ్వర్యాన ఒక ఉప్పుతాధికార సంఘం ఏర్పడింది. 1961—62 బడ్జెట్‌లో ఇందుకు ఒక 50 లక్షలు కేటాయించారు. కూడాను. రాజధాని నిర్మాణ కార్యాలకు ఒక ప్రత్యేక పబ్లిక్ వర్క్స్ సర్కిల్‌నూ కూడా ఏర్పరిచారు. నగరానికి నక్షాలు వేసే పనివలపేదిగా ఇటలీ, జపాన్, అర్జెంటైనా, అమెరికా, ఫ్రాన్సు దేశాల నగర నిర్మాణ కార్యకుశలురనూ, భారతీయ ప్రవీణులనూ కోరటం కూడా జరిగింది.

శ్రీ ఎ. కె. చందా అధ్యక్షతను ఏర్పడిన మూడవ ఆర్థిక వ్యవహారాల సంఘాన్ని ఈ రాజధాని నిర్మాణానికిగాను ప్రత్యేక గ్రాంటు ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కోరింది. కాని ఆ సంఘం ఆ కోరికను ఖాతరు చేయలేదు.

పోతే ఇందులో ప్రాంతీయాభిమానానికు సంబంధించిన గొడవ కూడా ఉంది. రాజధాని అహమ్మదాబాదులో ఉండాలనే వారిలాగే బరోడా, రాజకోట, కాండ్లాలలో ఉండాలని కోరేవారు కూడా ఉన్నారు. ఈ పూడు వత్వాలలో బరోడా పెద్ద పోటీదారుగా ఉంది. రాష్ట్రంలో బరోడా ద్వితీయ స్థానం వహించి ఉన్నదనీ, అహమ్మదాబాదులో వలె అక్కడ వసతి లోప వేమీ ఉండదనీ ఆ పట్టం రాజధానీ కావాలని కోరేవారి వాదం.

సహజవాయువుధర సమస్య

ఇటట్లా ఉండగా, సహజ వాయువు (గ్యాస్) ధర గురించి ఇంకొక వివాదం గుజరాతులో రేగుతోంది. నూనె, సహజ వాయువు వ్యవహారాల సంఘం గుజరాత్ విద్యుచ్ఛక్తి మండలికి సరఫరా చేసే సహజ వాయువుకు వెయ్యిఘనపు మీటర్లకు 90 రూపాయలు ధర నిర్ణయించింది. ఈ రెండు సంస్థలూ ఈ సందర్భంలో ఒక ఒప్పందం చేరుకున్నాయి. విద్యుచ్ఛక్తి మండలి ప్రస్తుతం బొగ్గుకు ఖర్చు పెడుతున్న సొమ్ములో నూటికి 25 వంతులు ఈ రీత్యా కలిసి వస్తున్నాయి. ఈ ఏర్పాటు ఎవరికీ నచ్చలేదు. ఇందుకు కారణం అప్పాయకు, సౌర్‌కోటియాలనుంచి సరఫరా అయే సహజ వాయువు ధర వెయ్యి ఘనపు మీటర్లు 9 రూపాయలు మాత్రమే ఉండటం. దానితో పోలిస్తే ఇక్కడి ధర పదింతలు ఉండటంవల్ల ఇందులో ఏదో వివక్షత చూపబడిందనే భావం ఏర్పడింది.

కేంద్ర గనులు, ఇంధనాల మంత్రి ఎ. వి. అలగేశన్, ఆ ధరను ఆయిల్ ఇండియా కంపెనీ నిర్ణయించిందనీ, ఈ ధరను నూనె సహజ వాయు వ్యవహారాల సంఘం నిర్ణయించిందనీ, అదీగాక అస్సాములో 'గ్యాస్' సరాసరి 'గ్యాస్‌ఫీల' నుంచి సరఫరా అవుతుందనీ, గుజరాత్‌లో అట్లాకాక గొట్టాల ద్వారా సరఫరా అవుతుందనీ అందుచేత ధరలలో వ్యత్యాసం ఉండక తప్పదనీ అన్నారు. దానితో అగ్నికి ఆజ్యం తోడ్పడినట్లయింది. రాష్ట్ర విద్యుచ్ఛక్తి ఉపమంత్రి దేవేంద్ర దేశాయ్, ఈ వ్యత్యాసం విషయమై కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వం ఒక లేఖ వ్రాసిందని అన్నారు. అటువంటిదేమీ తమకు అందలేదని శ్రీ అలగేశన్ అన్నారు.

ఈ గ్యాస్ ధర నిర్ణయం గుజరాత్‌కు చాలా ముఖ్యమయింది. ఎందుచేతనంటే అక్కడ పరిశ్రమల అభివృద్ధి చవకగా లభించే ఈ గ్యాస్‌పైన ఆధారపడిఉంటుంది. పైగా కోయాలీ సమీపంలో ఒక ఎరువుల ఫ్యాక్టరీ వస్తోంది. అది కూడా ఈ గ్యాస్‌తోనే నడవవలసి వుంది. అందుచేత ఈ వ్యవహారం ఎట్లా తేలబోతుందా అని అన్ని వర్గాల ప్రజా, ప్రత్యేకించి పారిశ్రామికులు ఎదురు చూస్తున్నారు.

మరొక ముఖ్యమైన ఉపఎన్నిక

గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి జీవరాజ్ మెహతా లండన్లో హైకమీషనరుగా వెడతారని అనుకొంటున్నారు. అదే నిజమైతే శాసన సభలో ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న అమ్రేలీ నియోజక స్థానానికిఉప ఎన్నిక జరగవలసి ఉంటుంది. అది చాలా ముఖ్యమైనదిగా పరిణమించగలదు. ఎందుచేతనంటే ఇటీవల జరిగిన రెండు ఉప ఎన్నికలలో కాంగ్రెస్‌ను వోడించిన స్వతంత్ర పార్టీ ఈ ఉప ఎన్నికలో కూడా కాంగ్రెసును వోడించి, ఆ స్థానాన్ని కైవసం చేసుకోవాలని అప్పుడే ఆయత్త మవుతోంది. గడచిన అన్ని ఎన్నికలలోనూ ఈ స్థానం కాంగ్రెసుకే లభించింది. అందుకు ప్రధానంగా శ్రీ జీవరాజ్ మెహతా పట్ల ప్రజలుగల అభిమానమే కారణ మనవచ్చు. ఈపరి ఆయన రంగంలో లేకపోటంవల్ల ఏమి జరుగుతుందో చెప్పటం కష్టమే.

— ఐ. పి. ఏ.]

ముని సిపల్ పాలన

బిడీల పంపిణీ

ముని సిపల్ పరిపాలనాశాఖ కార్యకలాపాలు 1962—63 వ సంవత్సరంలో ప్రశంసార్హమైన ప్రగతిని సూచించాయి. ఆంధ్ర ప్రాంతంలో, మద్రాసుజిల్లా మునిసిపాలిటీ చట్టంక్రింద తెలంగాణా ప్రాంతంలో హైదరాబాదుజిల్లా మునిసిపాలిటీ చట్టంక్రింద, మునిసిపల్ పరిపాలన కొనసాగుతున్నది. సమీకృత మునిసిపల్ బిల్లు ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

1962 నవంబరు మొదటి తేదీ నాటికి ఆంధ్ర ప్రాంతంలో 48 మునిసిపాలిటీలు, తెలంగాణా ప్రాంతంలో 20 నగర మునిసిపాలిటీలు, 59 పట్టణ మునిసిపాలిటీలు ఉన్నాయి. అనంతపురం జిల్లాలోని రాయదుర్గం పంచాయతీని—1963 అక్టోబరు మొదటి తేదీ నుంచి—మునిసిపాలిటీగా రూపొందించటం, జహీరాబాదు, సంగారెడ్డి, సదాశివపేట, జైన్పల్లి పట్టణ మునిసిపాలిటీలను నగర మునిసిపాలిటీలుగా మార్చడం జరిగింది. కనుక ఇప్పుడు ఆంధ్ర ప్రాంతంలో మొత్తం 49 మునిసిపాలిటీలు తెలంగాణా ప్రాంతంలో 24 నగర మునిసిపాలిటీలు 55 పట్టణ మునిసిపాలిటీలు ఉన్నాయి. కొన్ని పంచాయతీలను మునిసిపాలిటీలుగాను కొన్ని పట్టణ మునిసిపాలిటీలను నగర మునిసిపాలిటీలుగాను మార్చడానికి సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. ఈ మునిసిపాలిటీలలో వయోజన ఓటర్లపై ఎన్నికలు జరిగాయి.

పన్నులు, ఫీజుల వసూళ్లు

మునిసిపాలిటీలు వివిధ పన్నులు, ఫీజులు విధించి వసూలు చేస్తాయి. వీటిలో ఆస్తిపన్ను, భూమిపన్ను, వృత్తిపన్ను, వాహనాల పన్ను, వినోదపు పన్ను, లైసెన్సు ఫీజులు ముఖ్యమైనవి. తెలంగాణా ప్రాంతంలోని అనేక మునిసిపాలిటీలు అడ్వాయ్ పన్ను విధిస్తున్నాయి. కాగా, ఆంధ్ర ప్రాంతంలోని మునిసిపాలిటీలు అడ్వాయ్ పన్ను విధించడం లేదు. ఈ ప్రాంతంలో అమల్లో నున్న మునిసిపాలిటీ చట్టంలో ఇందుకు సంబంధించిన నిబంధన లేకపోవడమే దీనికి కారణం. మునిసిపాలిటీల ఆదాయాన్ని రోడ్ల నిర్మాణం, నీటి సరఫరా, డ్రైనేజి, దీపాలు మొదలైన వివిధ పౌర సౌకర్యాల కొరకు వెచ్చిస్తారు.

విశాఖపట్నం మునిసిపాలిటీ 1 సంవత్సరాలపాటు రద్దు చేయబడింది. 1963 ఆగస్టులో ఎన్నికలు జరిగాయి. గుంటూరు మునిసిపాలిటీ ఎన్నికలను ప్రభుత్వం 1960 వ సం. లో వోటర్ల బాబితాల ప్రకటన దశలో నిలిపివేసింది. ఎన్నికలు జరిపించడానికి ఇప్పుడు ప్రతిపాదించారు. 1963 నవంబరు 6 న పోలింగు జరుగవలసి ఉంది. తుని, రామచంద్రాపురం మునిసిపల్ ఎన్నికలు కూడా 1963 ఆగస్టులో ముగిశాయి. నిజామాబాదు జిల్లాలోని బోధన్ కమిటీ సక్రమంగా వ్యవహరించక పోవడంవల్ల ప్రభుత్వం దానిని రద్దుచేసింది.

కేంద్రంనుంచి సబ్సిడీ

ఇదే కాలంలో మునిసిపాలిటీలలో పనిచేసే పాకీ పనివారలకు, వూడ్చు పనివారలకు పని ముట్లు, ఇతర రక్షిత ఉపకరణాలను సరఫరా చేసే నిమిత్తం మునిసిపాలిటీలకు సబ్సిడీగా వంపిణీ చేయడానికిగాను మునిసిపల్ పరిపాలనా శాఖ డైరెక్టరుకు కేంద్రప్రభుత్వం తాలూకు మొత్తాలను అప్పగించడం జరిగింది. దొడ్డు మొదలైనవాటిని ఉత్పత్తి చేయడానికి ఎయోగించబడే పాకీపనివారు, వూడ్చుపనివారు ఏ రకంగా కూడా మళ్ళీ ముట్టుకుండా ఉండేందుకు, దాన్ని నెత్తిమీద మోయ అవసరంలేకుండా ఉండేందుకూ వీలుగా మళ్ళారి కమిటీ సిఫార్సుల ననుసరించి రూపొందించబడిన కేంద్ర పథకం మేరకు ఈ పనిముట్లను సరఫరా చేస్తారు. ఒంటచక్రం బండ్లు, స్ప్రింకర్లు, గన్‌బ్యూట్లు, రబ్బరు చేతి తొడుగులు కొనగోలు నిమిత్తం మునిసిపాలిటీలకు రు. 1.75 లక్షలు సబ్సిడీగా వంపిణీ చేశారు. ఈ సబ్సిడీ మొత్తంలో 50 శాతం లేక 25 శాతం మొత్తాన్ని మాచింగ్ గ్రాంటుగా కలపవలసిందిగా మునిసిపాలిటీలను కోరడం జరిగింది. సబ్సిడీ, మాచింగ్ గ్రాంటు మొత్తాలతో ఆమోదించబడిన ఉత్పత్తి దార్లచే చక్రం బండ్లు, మొదలైన ఇతర పరికరాలను ఉత్పత్తి చేయించి మునిసిపాలిటీలకు సరఫరా చేయడం జరిగింది.

ఇంతేగాక వరంగల్, కర్నూలు, గుంటూరు మునిసిపాలిటీలకు రు. 2 లక్షలు మేరకు సబ్సిడీ మంజూరు చేశారు. ఈ మొత్తం లో వరంగల్, గుంటూరు మునిసిపాలిటీలకు చెరి రూ. 70,000 లు, కర్నూలు మునిసిపాలిటీకి రు. 60,000 లు మంజూరు చేశారు. మునిసిపాలిటీలలో పనిచేసే పాకీ పనివారు, వూడ్చు పనివారల పనిపరిస్థితులను బాగుపరచేందుకు మళ్ళారి కమిటీ సిఫార్సులకు సంబంధించిన పూర్తి కార్యక్రమాన్ని చేపట్టటానికి ఈ సబ్సిడీ మంజూరు చేశారు.

మునిసిపాలిటీలలో పనిచేసే పాకీ, వూడ్చు పనివారం జీవన పరిస్థితులను అభివృద్ధి పరచేందుకు కొన్ని మునిసిపాలిటీలకు, పాకీ పనివారల నివాసం ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి, నివేశన స్థలం సేకరణకూ రు. 750 ల చొప్పున సబ్సిడీలు మంజూరు చేయడం జరిగింది.

ఇండ్ల నిర్మాణానికి సబ్సిడీలు ఇవ్వబడిన మున్సిపాలిటీలు సబ్సిడీకి సహజమైన మొత్తాన్ని గాని, లేక 20 శాతం మొత్తాన్ని కాని వాటిలో ఏది అధికమైతే అంత మొత్తాన్ని ఇచ్చి ఇండ్లు నిర్మిస్

శాంతి రక్షణకు ప్రత్యేక యంత్రాంగం

సమితి రాజకీయ సంఘంలో శ్రీమతి విజయలక్ష్మి ప్రతిపాదన

సమితి కార్యాలయం, అక్టోబరు 31:— సంపూర్ణ నిరాయుధీకరణ కోసమూ, సర్వులకూ సమ్మతమయే అంతర్జాతీయ శాంతి సంరక్షణ యంత్రాంగ సృష్టికోసమూ ఏకకాలంలోనే కృషిసాగాలని భారత ప్రతినిధి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ కోరారు.

ఆ యంత్రాంగం వల్ల మాత్రమే, నిరాయుధ ప్రపంచంలో శాంతిని నాటికే శక్తి కలిగి వుండాలని శ్రీమతి విజయలక్ష్మి సమితి రాజకీయ సంఘంలో నిరాయుధీకరణపై జరుగుతున్న సాధారణ చర్చలో పాల్గొంటూ అన్నారు.

సమితి లోగడ నియమించివున్న నిరాయుధీకరణ సంప్రతింపుల సంఘంలోని 17 ముఖ్య రాజ్యాలవారు సమితిలో సభ్యత్వంగల సకల దేశాలూ అణ్వస్త్ర పాటవ పరీక్షల పరిమితి నిషేధానికి మాస్కోలో ఆత్రరాజ్యత్రయం చేసుకొన్న ఒప్పందంపై సంతకాలు చేయాలనికోరే ఒక తీర్మానాన్ని ఈసంఘం ముందు వుంచాయి.

అణ్వస్త్ర పాటవపరీక్షల సంపూర్ణ నిషేధానికి ప్రయత్నాలు సాగిస్తూనే వుండవలసిందని ఈతీర్మానం సంప్రతింపుల సంఘాన్ని కోరుతున్నది.

అమెరికా రష్యా ప్రతినిధులు ఈతీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరారు.

భారత ప్రతినిధి ప్రసంగిస్తూ నిరాయుధీకరణ సంప్రతింపులలో పాల్గొనటానికి ఫ్రాన్సు నిరాకరించటం శోచనీయమనీ ఎట్లాగైనా ఆదేశం పాల్గొనేటట్లు చేయటం అవసరమనీ అన్నారు.

ఆపరమైన సేనాబలంగల చైనానుకూడా ఈ సంప్రతింపులలోకి నిరాయుధీకరణ ఒప్పందాలలోకి తీసుకురావటం చాలా ముఖ్యమన్నారు.

జనీవాలో సంప్రతింపులు ప్రధానంగా 3 అంశాల గురించి జరిగాయి. వాటిలో నిరాయుధీకరణకు సంబంధించినవే అన్నిటికంటే మందకొడిగా వున్నాయి. ఆంతమాత్రాన మనం నిరుత్సాహపడవలసిన అవసరంలేదు. ముందుగా కొన్ని అంశాలపై అంగీకారం కుదిరితే తప్ప ఈవిషయంలో ముందుకు వెళ్లటం సాధ్యంకాదని ఆ సంప్రతింపులవల్ల స్పష్టం అయింది. నిరాయుధీకరణ ఒప్పందం కుదిరిన తర్వాత దానిని ఆచరణలో పెట్టేందుకు తీసుకోవలసిన చర్యలను ముందు చర్చించటం మంచిదని అటు సోవియట్ బృందమూ, ఇటు పాశ్చాత్య బృందమూ భావించి, కొన్ని చర్యలను సూచించారు కూడా. మాస్కో, వాషింగ్టన్ మధ్య ప్రత్యక్ష సంప్రదింపులు, కక్ష్యలోకి అణ్వాయుధాలు కొనుంచ వేయటాలి ప్రకటించడం చాలా ముఖ్యమైనవని. అంతరిక్షాన్ని పైనిక ప్రయోజనాలకు వినియోగించటం అక్రమమని ప్రకటించవలసిందిగా మాదేశం కోరుతూనే వుంటుంది.

అణుధార్మికతమందలాలసృష్టి అణ్వాయుధాల వ్యాప్తిని ఆరికట్టడానికి కొంత ఉపకరించేమాటా నిజమే. కాని ఆ సమందలాలలో రహస్యంగా అణ్వాయుధాల ఉత్పత్తిగానీ, సేకరణగానీ జరగకుండా తనిఖీచేసే ఏర్పాటు అవసరం. ఒక ప్రదేశాన్ని అణురహిత మండలంగా ప్రకటిస్తూ సమితి తీర్మానం చేసినంతమాత్రాన సరిపోదు. ఆ తీర్మానాన్ని పాటించేలా అణ్వాయుధాలుగల దేశాలు తగు హామీలు ఇవ్వాలి. పైనిక ప్రాధాన్యంగల దేశాలన్నీ రెండవ దశలో నిరాయుధీకరణ ఒప్పందంలో చేరటం అవసరమని జనీవా సమావేశంలో ఒప్పుకొన్నారు. మా వుద్దేశంలో అటువంటి దేశాలు ఇంకా ముందే, ప్రథమదశలోనే ఒప్పందంలో చేరితీరాలి. సర్వదేశాలూ నిరాయుధీకరణకు సక్రమ పథకాలు వేసుకొనేందుకు అది అవకరిస్తుంది. కమ్యూనిస్టు చైనాకు అపారమైన సేనవుంది. ఆదేశం అంతసేనను కలిగివుండి, ప్రపంచం ప్రజ ఏనాడూ ఆమోదించజాలని పనులకు దానిని అది వినియోగించే అవకాశం వుంటే నిరాయుధీకరణం నిష్ప్రయోజనమే అయిపోతుంది. ఈ విషయాన్ని అందరూ జాగ్రత్తగా ఆలోచించాలి.

పిమ్మట శ్రీమతి విజయలక్ష్మి, అగ్రరాజ్యాల మధ్య అవిశ్వాసం అనుమానాలను తొలగించటంలోనూ, ముఖ్యమైన ఒప్పందాలకు రంగం సిద్ధంచేయటంలోనూ నిరాయుధీకరణ సంప్రతింపుల సంఘంచేసిన కృషిని ప్రశంసించారు. ఆ సంఘంలోని 17 దేశాల అగ్రనాయకులు వచ్చేయేడాది మొదటి సగంలో సమావేశం కావటం మంచిదని సోవియట్ రష్యా చేసిన సూచనను సమర్థించారు.

ప్రసంగాన్ని ముగిస్తూ శ్రీమతి విజయలక్ష్మి ఇట్లా అన్నారు: ఈనాడు ప్రతిచోటా ప్రజలను ప్రధానంగా కలవరపరుస్తున్నది ఈ నిరాయుధీకరణ సమస్యే. ఈ విషయంలో సమితి చేయగలిగే దానిపైనే వారిభవిష్యదాశలు ఆధారపడివుంటాయి.

అటవీ సంపద అభివృద్ధి

రామ్‌సుభాగ్‌సింగ్ ఎపరణ

కోయంబత్తూరు, అక్టోబరు 31: తగినంతమంది సిబ్బంది లేక, తగు ప్రోత్సాహం లేక దేశంలోని అటవీసంపద బాగా దెబ్బ తింటున్నదని కేంద్ర వ్యవసాయ మంత్రి రాంసుభాగ్ సింగ్ సేడిచట వెల్లడి చేశారు.

వని కష్టం, జీతాలు తక్కువ అని, అందువల్ల అటవీశాఖోద్యోగాలు వాంఛిస్తగ్గవి కావని ప్రజలు భావిస్తున్నారని వారన్నారు. కష్టపడి పనిచేసే ప్రతిభావంతులకు చక్కని అవకాశాలను అందించటానికి ప్రభుత్వం ఒక భారత అటవీ సంస్థను వెంకొల్పదలచిందని వారు చెప్పారు.

ఇచట నడపబడ్డ ఫారెస్ట్ రేంజర్స్ కళాశాల, పరిశోధన కేంద్రం తాలూకు స్వర్ణోత్సవం, వార్షిక స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ వారు ఉన్నత అటవీ ఉద్యోగులకు కేంద్రం శిక్షణ కొనసాగిస్తున్నందుకుసంతోషాన్ని ప్రకటించారు.

అడవులను సముచితంగా రక్షించి, శాస్త్రపద్ధతులతో పోషించాలని వారు కోరారు. నదీలోయ ప్రాజెక్టు ప్రాంతాలలో భూసార సంరక్షణ, వృక్షాలను నాటే కార్యక్రమాల అవసరాన్ని వారు నొక్కి చెప్పారు.

డెహ్రాడూన్ అటవీ పరిశోధనా సంస్థ కళాశాలల అధ్యక్షుడు శ్రీ ఎం. పి. తాజ్‌ముద్ ప్రసంగాలన్నవి మచ్చారు.

ఆ కళాశాలలోని అటవీ విద్యా డైరక్టరు శ్రీ టి. ఎస్. శ్రీవాస్తవ ఇచ్చిన కళాశాల నివేదికను సమర్పించారు.

భారత ప్రభుత్వంలో అటవీశాఖ ఇనస్పెక్టర్—జనరల్‌గా పనిచేస్తున్న శ్రీ వి. ఎస్. రావు ఏర్పాటూ ఐదవవార్షికోత్సవం, పన్నమ్మగవారోత్సవాలను జరుపుకోవటంవల్ల ఈ విషయాలపై సేడు ప్రసంగం తగు ఏర్పాటు అందుకున్నదని తెల్పారు.

వా. రాంసుభాగ్‌సింగ్ 1961-63 శిక్షణ కోర్సులో శిక్షణ పొందిన 103 మందికి సర్టిఫికేట్లను వంచిపెట్టారు.



మొరాకో ఆల్జీరియా సరిహద్దులలో యుద్ధవిరమణకు అంగీకారంకుదిరింది. అయినప్పటికి మొరాకో సైనికులు ఈతచెట్ల నీడనువుండి, తమ సరిహద్దులను భద్రంగా కాపాడుతున్నారు. —యు. పి. ఐ]

పాకిస్తాన్‌తో మైత్రే భారత్ అభిలాష

ఆత్మగౌరవాన్ని విడనాడలేమని గవర్నర్లసభలో రాష్ట్రపతి అభిభాషణ

న్యూఢిల్లీ, అక్టోబరు 31: పాకిస్తాన్‌తో స్నేహంగా వుండటమే భారతదేశ అభిలాషఅనీ, అయితే ఆత్మగౌరవ ప్రతిష్ఠలకూ ప్రాదేశిక సమగ్రతకూ భంగం కలగటాన్నిమాత్రం సహించదనీ రాష్ట్రపతి రాధాకృష్ణన్ నేడు గవర్నర్ల సమావేశంలో వక్కాణించారు.

చైనాతో సంబంధాల గురించి ప్రస్తావిస్తూ, ఆదేశం ఇంకా కొలంబో ప్రతిపాదనల్ని పూర్తిగా ఆమోదించలేదనీ, వారు వాటిని అంగీకరించి, సంప్రతింపులకు సావకాశం కలిగించి, ఆరీత్యా ఉభయదేశాల మధ్య శాంతి సామరస్యాలు తిరిగి ఏర్పడటానికి కలిసిరాగలరనే తాము మనస్ఫూర్తిగా ఆశిస్తున్నట్లు రాష్ట్రపతి అన్నారు.

అణ్వస్త్రపాటవ పరీక్షల పరిమితనిషేధపు ఒప్పందం జరగటం అంతర్జాతీయవాతావరణం సడలటానికి తోడ్పడిందనీ, అది చాలా ప్రధానమైన విషయమనీ చైనా, ఫ్రాన్సు, అల్జీరియాలవ్ తక్కిన దేశాలు దానిపై అన్నీ ఒప్పందంపై సంతకాలు చేయటం సంతోషకరమనీ రాష్ట్రపతి అన్నారు.

పాకిస్తాన్‌మ గురించి రాష్ట్రపతి ఇట్లా అన్నారు: ఆ దేశంతో మామూలు సంబంధాలు ఏర్పరుచుకోవటానికి మనం చేస్తున్న ప్రయత్నాలు ఇంతవరకూ అనుకొన్న ఫలితాలనీయలేదు. అయినా ప్రధానమైన విభేదాలను న్యాయంగా, గౌరవకరంగా పరిష్కరించుకొనటానికి మన ప్రయత్నాలను కొనసాగిస్తునే వుంటాము. అదేంతో స్నేహంగా ఉండాలనే మన అభిలాష. అయితే ఆత్మగౌరవ ప్రతిష్ఠలకూ, ప్రాదేశిక సమగ్రతకూ భంగం కలగటాన్నిమాత్రం సహించజాలము.

చైనా దురాక్రమణ గురించి ప్రస్తావించి, దేశభద్రతకు ఎటువంటి ముప్పునైనా ఎదుర్కొనటానికి వీలుగా రక్షణను పెంపొందించటానికి ప్రభుత్వం దృఢంగా నిశ్చయించుకొన్నదని రాష్ట్రపతి ఉద్ఘాటించారు. వ్యవసాయిక పారిశ్రామిక అభివృద్ధికి భంగం ఐనీ కలుగకుండానే మనం ఆపని చేసుకోవలసి వుంది. పారిశ్రామికాభివృద్ధి దేశరక్షణా అవినా భావసంబంధం కలిగినట్టివి. ఆ రెండింటినీ పెంపొందించుకోటమే మన ధ్యేయం నిజమైన ప్రజాస్వామ్యానికి అర్థం అందరికీ ఓట్లు ఉండటమే కాదు, తినటానికి తిండి, కట్టటానికి బట్ట, ఉండటానికి ఇల్లు చేయటానికి పని అందరికీ ఉండాలి. ప్రణాళికబద్ధమైన అభివృద్ధి కృషిద్వారా ఆలక్ష్యాన్ని సాధించటానికి మన సంకల్పిచేస్తున్నాము. అని రాష్ట్రపతి అన్నారు.

రాకెట్ల కంటే ఆహారం ముఖ్యం

రష్యా నిర్ణయం ఆంతర్యం

లండన్, అక్టోబరు 30: చంద్రలోక యాత్రికు మానవునిని పంపించే యాత్రాన్ని విరమించటానికి శ్రీ కృశ్చేవ్ చేసుకున్న నిర్ణయాన్ని బట్టి రష్యా రాకెట్ల ప్రయోగానికన్నా ఆహార సమస్యకు ఎక్కువ ప్రాధాన్యోతను ఇవ్వాల్సిన అవసరం వచ్చిందని 'ఫైనాన్షియల్ టైమ్స్' వ్యాఖ్యానించింది.

ఇప్పుడు రష్యా 1964 సంవత్సరపు బడ్జెటును తయారుచేస్తున్నది. అందులో రసాయనిక పరిశ్రమను మరికొంత ఎక్కువ మొత్తాన్నికేటాయిస్తారని ఈపత్రికవ్రాసింది. ధాన్యంలోటు తిరిగి రాకుండా చూసుకోవాలంటే ఎరువులకు ప్రాధాన్యత యివ్వాల్సి ఉంటుందనికూడా వ్రాసింది.

ఎరువుల పరిశ్రమకు 300 కోట్ల రూబెళ్ళనుండి 400 కోట్ల రూబెళ్ళవరకు కేటాయించమన్నట్టు శ్రీ కృశ్చేవ్ చెప్పి చేసియున్నారు.

ఉత్పత్తి 8 నుండి 9 శాతంవరకు పెరగటంవల్ల 1964 సంవత్సరానికి కొంత అదనపు రాబడి అభిస్తున్నప్పటికీ జరుపెట్టవలసిన అవసరాలు దీనికిమించి పెరిగిపోయిందున రష్యా చంద్రలోకానికి రాకెట్‌ను ప్రయోగించే వధకాలను విరమించుకోవలసి వచ్చింది.

రసాయనిక పరిశ్రమకు ఎక్కువ ఖర్చు పెట్టవలసిన అవసరం కనబడటంతో ఏదోఒక రంగంలో పొదుపు చేయాల్సివస్తున్నది. పైనిక రంగంలో కాని వినియోగ దార్ల పరిశ్రమలో కాని కోత విధించటానికి శ్రీ కృశ్చేవ్ అంగీకరించలేదు.

"రష్యాలో జీవన ప్రమాణాలను మెరుగు చేయాలంటూ పస్తున్నవత్తిడి చాలా తీవ్రంగా ఉన్నది. అధికారంలో ఉన్నవారు ఆ వత్తిడిని త్రోసిపుచ్చా లనుకున్నా ఆ విధంగా చేయలేక పోతున్నారు." అని ఆ పత్రిక వ్రాసింది

ఇటీవల రష్యానుగురించి పోలిష్ పత్రిక ఒకటి వ్యంగ్యంగా విమర్శించింది. తెగిపోయిన ఒకలిప్పు కేదురుగా ఇద్దరుమనుష్యులు నిలబడి "రష్యన్లు చంద్రలోకానికి వెళ్తున్నారు. మనం నాలుగో అంతస్థుకీ వెళ్ళలేక పోతున్నాం." అని వివరిస్తున్నట్టు వేసిన కార్టూనది. రష్యన్లు తమ చంద్రలోక యాత్రను విరమించుకుని ఈ కార్టూన్‌లోని అభిప్రాయాన్ని గుర్తించి నడుచుకుంటున్నారు. (నా.సెన్.)

అమెరికా అణ్వస్త్ర శక్తి రెట్టింపు

—కెనెడీ ప్రకటన

ఫిలడెల్ఫియా, అక్టో 31: అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ గతరాత్రి ఒక విందులో ప్రసంగిస్తూ తన ప్రభుత్వం అణ్వస్త్ర శక్తిని రెట్టింపు చేసిందన్నారు.

డెమొక్రాటిక్ పార్టీకి నిధులు సేకరించేందుకై జరిగినవిందులో శ్రీ కెనెడీ ప్రసంగిస్తూ అమెరికా ఇప్పుడున్నంత శక్తివంతంగా ముందెన్నడూ లేదని, శాంతి అవకాశాలుకూడా ఇప్పుడే హెచ్చుగా వున్నవని వాక్రుచ్చారు.

అణ్వస్త్రశక్తి పెంపొందడమే కాక యుద్ధానికి సర్వసన్నద్ధమై వుండే పదాతిదళాల సంఖ్య నాటికి 45 వంతులు పెరిగిందని, సైనికులను చేరేసే విమానాలు నాటికి 175 వంతున పెరిగినవని, గెరిల్లాదళాలు ఐదింతలు హెచ్చినవని ఆయన తెలియజేశారు. ఈ అభివృద్ధి అంతా 1961 జనవరిలో తన బాధ్యతలు వహించినప్పటినుంచి సాధించబడినట్టి దన్నారు.

"అమెరికా నేడు పురోగమనం సాగిస్తున్నది. మిత్రులు, శత్రువులు కూడా అమెరికాను గౌరవిస్తున్నారు. ముందెన్నెటికంటె అమెరికా నేడు శక్తివంతమైనది; అభ్యుదయదాయకమైనది" అని ఆయన వక్కాణించారు.

ఢిల్లీలోని క్యూబాయాయదారి మాన్యుయల్ స్టోలిక్ నోలీగాడ్‌కు క్యూబా తుపాను బాధితుల సహాయార్థం 10 వేల రూపాయల కిమ్మతుచేసే మందులను విదేశాంగశాఖలో మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ అందజేశారు.

పెద్దవారికి మర్యాదలు

త్వరలో దేవాలయాలకు ఉత్తర్వులు

హైదరాబాదు, అక్టో 31: ధర్మాదాయాలమంత్రి శ్రీమతి టి. యస్. సదాలక్ష్మి త్వరలోనే దేవాలయాలన్నింటికీ పెద్దవారెవరైనా వచ్చినప్పుడు చేసే మర్యాదలు గూర్చి వుత్తర్వులు జారీ చేయగలరని ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

శ్రీ వెన్నెలకంటి రాఘయ్యగారికి, ధర్మాదాయాలమంత్రిణీమధ్యజరిగిన వుత్తరప్రత్యుత్తరాలు గూర్చిన ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి పై విషయం తెలియజేశారు.

అదన ఉద్యోగులు ఈక్కొక్కప్పుడు లంచాగా చేస్తూనుంటారు. ఈ ఆలయ మర్యాదల ఆచారము తిరుపతి, శ్రీశైలంలాంటి పెద్ద దేవాలయాలకు మాత్రమే పరిమిత మవ్వాలి. ఈపద్ధతిని నిలిపివేయడం చిన్న దేవాలయాలకు స్పష్టంగా తెలియజేయాలి. ధర్మాదాయాల మంత్రి స్పష్టంగా సూచనలు ఇస్తూ వుత్తరువు జారీచేయగలరని ఆశిస్తున్నాను" అని శ్రీ సంజీవరెడ్డి తెలిపారు.

పాకిస్తాన్‌తో మైత్రే భారత్ అభిలాష

ఆత్మగౌరవాన్ని విడనాడలేమని గవర్నర్లసభలో రాష్ట్రపతి అభిభాషణ

న్యూఢిల్లీ, అక్టోబరు 31: పాకిస్తాన్‌తో స్నేహంగా వుండటమే భారతదేశ అభిలాషఅనీ, అయితే ఆత్మగౌరవ ప్రతిష్ఠలకూ ప్రాదేశిక సమగ్రతకూ భంగం కలగటాన్నిమాత్రం సహించదనీ రాష్ట్రపతి రాధాకృష్ణన్ నేడు గవర్నర్ల సమావేశంలో వక్కాణించారు.

చైనాతో సంబంధాల గురించి ప్రస్తావిస్తూ, ఆదేశం ఇంకా కొలంబో ప్రతిపాదనల్ని పూర్తిగా ఆమోదించలేదనీ, వారు వాటిని అంగీకరించి, సంప్రతింపులకు సావకాశం కలిగించి, ఆరీత్యా ఉభయదేశాల మధ్య శాంతి సామరస్యాలు తిరిగి ఏర్పడటానికి కలిసిరాగలరనే తాము మనస్ఫూర్తిగా ఆశిస్తున్నట్లు రాష్ట్రపతి అన్నారు.

అణ్వస్త్రపాటవ పరీక్షల పరిమితనిషేధపు ఒప్పందం జరగటం అంతర్జాతీయవాతావరణం సడలటానికి తోడ్పడిందనీ, అది చాలా ప్రధానమైన విషయమనీ చైనా, ఫ్రాన్సు, అల్జీరియాలవ్ తక్కిన దేశాలు దానిపై అన్నీ ఒప్పందంపై సంతకాలు చేయటం సంతోషకరమనీ రాష్ట్రపతి అన్నారు.

పాకిస్తాన్‌మ గురించి రాష్ట్రపతి ఇట్లా అన్నారు: ఆ దేశంతో మామూలు సంబంధాలు ఏర్పరుచుకోవటానికి మనం చేస్తున్న ప్రయత్నాలు ఇంతవరకూ అనుకొన్న ఫలితాలనీయలేదు. అయినా ప్రధానమైన విభేదాలను న్యాయంగా, గౌరవకరంగా పరిష్కరించుకొనటానికి మన ప్రయత్నాలను కొనసాగిస్తునే వుంటాము. అదేంతో స్నేహంగా ఉండాలనే మన అభిలాష. అయితే ఆత్మగౌరవ ప్రతిష్ఠలకూ, ప్రాదేశిక సమగ్రతకూ భంగం కలగటాన్నిమాత్రం సహించజాలము.

చైనా దురాక్రమణ గురించి ప్రస్తావించి, దేశభద్రతకు ఎటువంటి ముప్పునైనా ఎదుర్కొనటానికి వీలుగా రక్షణను పెంపొందించటానికి ప్రభుత్వం దృఢంగా నిశ్చయించుకొన్నదని రాష్ట్రపతి ఉద్ఘాటించారు. వ్యవసాయిక పారిశ్రామిక అభివృద్ధికి భంగం ఐనీ కలుగకుండానే మనం ఆపని చేసుకోవలసి వుంది. పారిశ్రామికాభివృద్ధి దేశరక్షణా అవినా భావసంబంధం కలిగినట్టివి. ఆ రెండింటినీ పెంపొందించుకోటమే మన ధ్యేయం నిజమైన ప్రజాస్వామ్యానికి అర్థం అందరికీ ఓట్లు ఉండటమే కాదు, తినటానికి తిండి, కట్టటానికి బట్ట, ఉండటానికి ఇల్లు చేయటానికి పని అందరికీ ఉండాలి. ప్రణాళికబద్ధమైన అభివృద్ధి కృషిద్వారా ఆలక్ష్యాన్ని సాధించటానికి మన సంకల్పిచేస్తున్నాము. అని రాష్ట్రపతి అన్నారు.

బస్సు ఢీకొని ఒకరి మరణం

తెనాలివద్ద సంఘటన

తెనాలి, అక్టోబరు 30: తెనాలికి సమీపంలోని నందివెలుగు రోడ్డులో సోమసుందర స్కూలెదుట మొన్నటి మధ్యాహ్నం కొందరు ఆర్. టి. సి. బస్సు ఢీకొన్నందున గాయపడ్డారు. గాయపడినవారి నందరిని తెనాలి జనరల్ హాస్పిటల్‌కు చేర్చారు. రామలింగం అనే ఆయన మొన్నటిదినం మరణించాడు. బస్సు డ్రైవరును అరెస్టుగావించి జామీను మీద వదలిపెట్టారు. దర్యాప్తు జరుగుతున్నది. (స్వ. వి.)

దక్షిణ విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షుల సమావేశం

అన్నామలైనగర్, అక్టోబరు 30: దక్షిణాదిలోని అన్నామలై, మైసూర్, మదరాసు, కేరళ, ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర, కర్నాటక, ఉస్మానియా విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు, నవంబర్ 2,3 తేదీలలో యిక్కడ ఏర్పాటైన సమావేశంలో, తమందరికీ సంబంధించిన సమస్యలను చర్చిస్తారు.

అన్నామలై విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డా. డి. పి. రామస్వామి అయ్యర్ యీసమావేశాన్ని ఏర్పాటుచేశారు.

ఆయుర్వేద మూలగ్రంథాలు; భావవివరీకరణ

—రామానుజస్వామి ప్రసంగం

హైదరాబాద్, అక్టోబర్ 28: "మన ప్రాచీనులు త్యాగమే ప్రాతిపదికగా మన వైద్యాన్ని తీర్చిదిద్దారు. ఆత్మజ్ఞానంగల త్రికాలజ్ఞులు, మహర్షులు ఈ గ్రంథాలను సమకూర్చారు. ఈ మూలగ్రంథసూత్రాలు మారవు. భావవివరీకరణ అవసరం. ఎప్పుడో వ్రాసిన గ్రంథాలు - ఈ కాలానికి అనువర్తిస్తాయా అనే శంక బాలశంకల వంటిది" అని శ్రీ వేదాల రామానుజస్వామిగారు నిన్నరాత్రి శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయంలో నేటిఆయుర్వేద విజ్ఞానాన్నిగూర్చి తెలియజేశారు.

శ్రీ రామానుజస్వామి ఇట్లా చెప్పారు: "ప్రాచీనులు వ్రాసిన గ్రంథాలు ఈ కాలానికి పనికి వస్తాయి. యది పోస్తి తదన్మత్ర—దీంట్లో ఏది చెప్పబడినది అది సర్వత్రా ఉన్నది. మేము స్పృశించనిది అన్యత్రా లేదు. సూర్యుడు తూర్పున ఉదయిస్తాడు. పశ్చిమాన అస్తమిస్తాడు. ఈ నూర్నూ యుగంలో ఇంగ్లండులో స్త్రీలకు మీసాలు రావడం లేదు. అమెరికాలో పురుషులు గర్భం ధరించడం లేదు. ఆధ్యాత్మిక, అధిదైవిక శక్తులకు అధి తికాలలో సమకూర్చి విజ్ఞానమున సమీకరించారు. ఆత్మ శక్తి సమన్వితమైన దివ్య చక్షువులతో వారు ఈ సూత్రాలను నిర్వచించారు. వాటిని వివరీకరించి, నేటి వాతావరణమునకు తగిన వ్యాఖ్యలు రచించాలి. లంతేగాని అప్పుడు రచించిన గ్రంథాలు ఇప్పుడు పనికిస్తాయా అంటే ఇది చాల శంక అనే అనాలి.

"సూత్రం సూత్రతవిదో విదుః" అతో బ్రహ్మజిజ్ఞాసా—బ్రహ్మ నిద్రయనుగూర్చితెలుసుకోవడానికి పూర్వాపర విషయాలు తెలియాలని ఎవ్వో చెప్పారు. ప్రాచీన గ్రంథాలు సంప్రదాయాలు అర్థంచేసుకొని వ్యాఖ్యలురచించాల్సి ఉన్నది!"

"అన్ని మతాల సత్యమూ ఒకటే. ఈ శ్వరుడొకడే. అయితే దేశ కాల పరిస్థితులను అనుసరించి భాష మారుతుంది కాని భావం మారదు. తత్వం ఒకటే. అపాంగాలు ఉన్నాయనుకోండి. ఇవి వివరీకరించాలి. ఔషధుల స్వరూపం జ్ఞానం ఉండాలి. జీవులలో, తామస, రాజస, సాత్విక ప్రకృతులతోపాటు మరి 16 రకాల ప్రకృతులు విమర్శించారు. ఔషధుల్లో ఒక్కొక్క దానిలో 18 భేదాలు చెప్పారు. ప్రయోగ ఋషి, వరుణ, మహేంద్ర, సర్వదాక్షిణ, పైశాచిక, పక్షి ఇత్యాదిగా ఉన్నాయి."

'అన్ని రోగాలమీద పనిచేసే మందు ఆయుర్వేదాలలో ఉన్నదా అన్నది ఒక ప్రశ్న. తప్పకుండా ఉన్నది. ఎల్లా ఉంది అంటారు. మరి వారికి పెన్సిలిన్‌లేదూ? మనకుఉన్నవి [illegible] ఆయుర్వేదం [illegible] ఆయుర్వేదం [illegible] మనుజులలో 18 [illegible] ప్రయోగాలు [illegible] ప్రకృతి [illegible] చెప్పారు. [illegible] ఔషధాలు [illegible] ఉన్నాయి. [illegible] ఔషధాలు [illegible] తగిన ఉపాయాలు [illegible] ఉపయోగిస్తాయి. [illegible] ప్రస్థానాలు [illegible] సంప్రదాయం [illegible] తేస్తాయి. [illegible] ప్రస్థానాలు [illegible] కొత్త సంప్రదాయం [illegible] స్థితాల్లో సక్రమంగా ఏర్పాటు చేయవలసి వుంటుంది. అందుకు ప్రభుత్వం [illegible]

"ఆయుర్వేదం వృత్తి [illegible] అయితే దగ్గరపోయింది. విద్యార్థులకు ఆటలో గురువు చెప్పేది వార్ధక్యం నాశికామార్జన ఆత్మ భూత దయాయా ప్రతి" అని అంటే దబ్బుకోసంగాదు. కోర్కెల తీర్చుకునేందుకు గాదు. కేవలం భూత దయతో చెయ్యగా వాయువా అని. త్యాగే నైకే అమృతత్వమానశుః అన్నది మన మతం. అటువంటి గురు శిష్య పరంపర అవసరమై వచ్చినది.

"ఆయుర్వేదం మానవసంతతిని నిర్మాణం చేసే యంత్రం. మన వేదం ఏమి చెబుతోంది. బ్రహ్మ పర్యస్వియగు బ్రాహ్మణుడు కావాలి. బాహు బల పరాక్రమ శూరుడగు క్షత్రియుడు కావాలి. వాడు శత్రు నిర్మూలకుడుగా ఉండాలి. మహారథికుడుగా ఉండాలి. గోవులు సరిగా పాలిచ్చేవి ఉండాలి. శీఘ్రంగా నడిచే గుర్రాలు ఉండాలి. బరువుమోసే ఎద్దులుండాలి. రూపవులోలైన యువతులుండాలి. స్త్రీలయందు దోషములు ప్రతిష్ఠింపబడినవి. ఆశిష్మలు, ద్రడి ద్రడిష్మలు బలిష్మలు పుట్టాలి. అంజడి లేక మేఘుడు వర్షించాలి. ఫల భరితములైన ఓషధులు పండాలి. మేము యోగము క్షేమము కలిగి ఉండాలి. ఈ ఆశయములతో ఆయుర్వేదం వేదమునుండి ఆవిర్భవించినది.

"ఇది వృత్తి కొరకేర్పడినదికాదు. చిరాయుర్విద్యా ప్రవృత్తి, దీర్ఘకాలము జీవించుటయందే ఆయుర్వేద పురుషార్థము ఉంది. ముఖలో పుట్టి పుబ్బలో మాడేదికాదు. చక్కని నడవడిక, గుండె నిబ్బరము, బాహుబలము గల వాడికి ఈ భూమి రత్నగర్భ. సంపద పెంచడం ఎల్లాగంటే—చదువులు, పర్వతాలు, అరణ్యాలు, ఆశ్రమాలు నదులు చూడమన్నారు. అంతటా వెదికితే భూమి బంగారాన్నిఇస్తుంది. నకల సంపదలనిస్తుంది."

"మానవుడు జితేంద్రియుడై ఉండాలని ఆయుర్వేదం ప్రబోధిస్తోంది. జితేంద్రియునకు ప్రకృతి సర్వదా వశీ భూతము. బాహు బల పరాక్రమముగల రాజులకు మేధాబల సమన్వితులైన బ్రాహ్మణులు సలహాదారులుగా ఉండేవారు. సంపన్నులైన వర్తకులు, కృషీవలులు వీరికి పోషకులుగా ఉండేవారు. ఆ పరస్పర సహకారము వర్ధిల్లినంత వరకు దేశ సౌభాగ్యము చెక్కు చెదరలేదు.'

నగరం పంచాయతీ అధ్యక్షుడు

భూపాలపూడి, అక్టోబర్ 31: శేషశైలాలూకా నగరం పంచాయతీ అధ్యక్షులుగా శ్రీ పువ్వాల బాలకోటేశ్వరరావుగారు ఎన్నికయ్యారు.

ఉత్సాహంగా, ఉల్లాసంగా నడవండి





ఎక్కడికంటే అక్కడికే వెళ్ళండి. నడకలో సౌలభ్యమున్నయిన యీ ప్రఖ్యాత బాటా బూట్లు తొడుక్కొని వెళ్ళండి. దృఢమైన యీ బూట్లతో కదుస్తుంటే కన్నుల పండువుగా వుంటుంది. మీ పాదాల ఒంపుసొంపులకు తగ్గట్టు బాటా బూట్లు చేయబడ్డవి. బాగా పట్టివుండి హాయిగా నడుపాయంగా వుంటాయి.

Bata

కైరాన్‌ను కాపాడినట్టి ప్రధానమంత్రి తాపత్రయం

పంజాబ్ కమ్యూనిస్టేతర ప్రతిపక్షాల విమర్శ

చండీఘర్, అక్టోబరు 31: ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ పంజాబ్ ముఖ్యమంత్రి కైరాన్‌పై ఈగవాల నివ్వకుండా పెనకవేసుకుని వస్తున్నారని పంజాబ్ కమ్యూనిస్టేతర పక్షాల సమైక్య సంఘటన వారు ఇవాళ ఆరోపణ చేశారు.

రష్యా పర్యటికి ప్రధానమంత్రి వంపిన లేఖపై వ్యాఖ్యానిస్తూ ఈ సమైక్య సంఘటన జారీచేసిన ప్రకటనలో "కైరాన్‌పై సుప్రీంకోర్టు చేసిన విమర్శల తీవ్రతను కప్పిపుచ్చడానికి శ్రీ నెహ్రూ అనుసరించిన పద్ధతి చాలా ఆశ్చర్యకరం ఉంది" అన్నారు.

సుప్రీం కోర్టు తీర్పులో, కైరాన్ అక్రమాలకు సంబంధించిన విమర్శనాపూర్వక వాక్యాలను ఉదహరించి తమ ప్రకటనలో ఇలా అన్నారు.

"న్యాయమూర్తులు వెల్లడించిన అభిప్రాయాలను బట్టి, కైరాన్ తన ఉద్యోగ విధులు సవ్యంగా నిర్వర్తించలేదని అర్థం అవ్వనప్పుడు ఉన్నతమైన ముఖ్యమంత్రి పదవికి అతనిని అట్టిగా లేదని, నిర్ధారణ అయింది. పదవికి రాజీనామా ఇవ్వడానికి ఈ అభిప్రాయాలే చాలు. ప్రతాప్‌సింగ్ కైరాన్, కేసు లో పార్టీవారు కాబట్టి; సుప్రీం కోర్టు తీర్పు ఆయనకు వర్తించడం ప్రధానమంత్రి చేసిన వాదంలో పనిలేదు. కేసులో తనవాడ మేదో చెప్పుకొనే అవకాశాలు కైరాన్‌కు ఉండికూడా ఆయన అసని చేయలేదంటే, పరిస్థితి తన వల్ల మరీ అధ్వాన్నమౌతుందన్న భయం చేతనే. అందుకే తమ హోదాకాకుండా వ్యవహారాన్ని సాగనివ్వాలని నిశ్చయించుకున్నారు. ప్రధానమంత్రి తన లేఖలో పేర్కొన్న "ప్రసిద్ధ న్యాయవాది" సుప్రీంకోర్టులో సొంత అఫిడవిట్ దాఖలు చేయవద్దని కైరాన్‌కు సలహా ఇచ్చిన కారణంకూడా ఇదే. దేశంలో ఉన్నతోన్నతమైన న్యాయస్థానం తీర్పును ముఖ్యమంత్రి శంకించారా? కైరాన్‌పై సుప్రీం కోర్టు చేసిన విమర్శల విషయంలో, కేవలం న్యాయశాస్త్ర సంబంధమైన విషయాలేకాక నైతికమైన విషయాలనుకూడా దృష్టిలో పెట్టుకొని, పూర్తిగా పరిశీలన చేస్తామని కొద్దిరోజులక్రిందట ప్రధానమంత్రి హామీ ఇచ్చి వున్నారు. అయినా కైరాన్ న్యాయశాస్త్ర విషయమైన లోపంగాటున దాగుకొనగల పక్షపాత్య ధోరణుందు అన్నవంతగా శ్రీ నెహ్రూ కాలాన్ని వెళ్ళబుచ్చడం, కోర్టు తీర్పు ప్రవర్తనకు విమర్శకు అవకాశమిచ్చేదిగా ఉండరాదు: ఈ పరిస్థితిలో, న్యాయశాస్త్ర విషయకమైన లోపాన్ని అవరాగా తీసుకొని, కైరాన్‌కు కాపాడాలని ప్రధానమంత్రి ప్రయత్నించడం, చాలా అప్రస్తుతంగానూ, ప్రజాస్వామ్యంలో కనినీ ఎయగనిదిగాను ఉంది."

కైరాన్ పై ఆరోపణలను ఇంతకుపూర్వం ఛేజర్ విచారిం చ దాన్నిగురించి ప్రధానమంత్రి రాష్ట్రపతికి వ్రాసినలేఖలో ఉపరించిన విషయాలను ప్రస్తావించి ఐక్యసంఘటన తమ ప్రకటనలో ఇలా విమర్శించారు.

"కొన్ని ఆరోపణల విషయంలో నిర్మాణాత్మకమైన బాధ్యత కైరాన్‌దే (ఛేజర్) తీర్పు ఇవ్వగా, ప్రధానమంత్రి ఆ తీర్పును బుద్ధిపూర్వకంగా పొమ్మనరని, సర్దోషి అని తేల్చివేశారు."

"కైరాన్ విషయంలో తామివ్వడు సంకల్పించిన చర్యను సమర్థించుకోడానికి ఇటీవల ప్రెసిడెంట్ కెనెడీ హత్యను ఉదాహరణగా ప్రస్తావించారు కాని, కైరాన్ వ్యవహారంలో ఇమిడివున్న సమస్యలు వేరుగానట్టి, ఆ ఉదాహరణ ఇక్కడ వర్తించదు."

మద్రాస్ మేయరు ఎన్నిక

మునిసిపల్ కాంగ్రెసు పార్టీ సమావేశం

మద్రాస్, అక్టోబరు 31: కాంగ్రెసు మునిసిపల్‌వార్డీ, నిన్న సాయంత్రము సమావేశమై 1963-64 సంవత్సరం మేయరు ఎన్నికకు ఎవరిని అభ్యర్థిగా పెట్టాలో చర్చించారు. సమావేశానికి పార్టీనాయకుడు డా. సి. శ్రీనివాస్ అధ్యక్షతవహించారు. మొత్తము 36 మంది 22 మంది సభ్యులు హాజరైనారు.

శ్రీ శివశంకర మెహతాను అభ్యర్థిగా నిర్ణయించాలని డా. శ్రీనివాస్ సూచించారు. ఈ ప్రతిపాదనకు ఏకగ్రీవంగా అంగీకారయోగ్యమైనదిగా ఎంచినప్పటి తుది నిర్ణయా నికిగాను నేటి సాయంత్రానికి సమావేశము వాయిదా పడింది.

కార్పొరేషన్‌లోని వండస్థానాలకు 10 ఖాళీగా వున్నాయి 3 ప్రత్యేకస్థానాలు వున్నాయి. వీనితో కలిసి మొత్తము 93 స్థానాలు వున్నాయి. కార్పొరేషన్‌లో పార్టీ బలాబలాలు: కాంగ్రెసు 36; డి. యం. కె-35; ముస్లిమ్ లీగ్-4; కమ్యూనిస్టులు-5; స్వతంత్రులు-2.

అవినీతి నిర్మూలన కార్యక్రమానికి నియమితులైన కేంద్ర, రాష్ట్ర అధికారుల మూడు రోజుల సమావేశానికి దేశీయ వ్యవహారాల శాఖలో మంత్రి శ్రీ ఆర్. ఎం. హజారీ నవిస్ అక్టోబరు 29 న ఢిల్లీలో ప్రారంభోత్సవం చేశారు.

రిజర్వు బ్యాంకుచే బుణాల మంజూరు విధానం సడలింపు

వాణిజ్య, పారిశ్రామికవర్గాల హర్షం

బొంబాయి, అక్టోబరు 30 వ్యవసాయిక వాణిజ్యాలవృద్ధి తరుణం అనన్యమైనదనుని రిజర్వుబ్యాంకు తమ బుణ ప్రదాన విధానాన్ని సుఖతరంచేస్తూ ఒక ప్రకటన వెలువరించింది.

ఉత్పత్తి కార్యక్రమాలకు అవసరమైన బుణాలు మంజూరు చెయ్యడంలో బ్యాంకులకు సహాయపడడానికి వ్యవసాయోత్పత్తుల క్రయవిక్రయాలకు, పారిశ్రామికాభివృద్ధికి ఏవైతే లభించేందుకు వీలుగా బుణవిధానం సడలింపు తలపెట్టినట్లు రిజర్వుబ్యాంకు ప్రకటనలో కలదు.

నేటినుంచే అమలులోకివచ్చే ఈ విధానం అనుసరించి రిజర్వుబ్యాంకునుంచి బ్యాంకులు తమ రిజర్వు లో నాల్గింట మూండవ వంతుకు సమానమైన మొత్తం నూటికి పాలుకు రూ 4-50 ం వడ్డీపైన, తిరిగి అదేమొత్తం ఆరువంతుల వడ్డీపైన బుణం తీసుకొనేందుకు వీలుంటుంది.

పై మొత్తాలకు మించి (అనగా రిజర్వుని మొత్తంకంటె ఒకటిన్నర రెట్లు మించి) లభ్యతీసుకొనే విషయమై రిజర్వుబ్యాంకి, బుణాలుతీసుకునే బ్యాంకి చర్చించవచ్చు. అట్టి అదనపు మొత్తాలకు ఆరువంతుల వడ్డీ వసూలుచెయ్యబడుతుంది.

కొత్తపద్ధతిలో హామ్ బుణం తక్కువ వడ్డీపై యివ్వడానికి నిబంధనలు, సహకార సంస్థలకు ఎరుమతి బిల్లులపై బ్యాంకులు బుణాలు యివ్వడానికి వున్న నిబంధనలలో అనేక మార్పులు కొనసాగవచ్చు.

వాణిజ్యవర్గాల హర్షం

నూతన విధానాన్ని ప్రశంసిస్తూ రిజర్వుబ్యాంకి చేసిన ప్రకటనపట్ల బొంబాయిలోని వాణిజ్య పారిశ్రామికవర్గాల హర్షం వెలిబుచ్చినవి. అధికారంగంలో శీఘ్రగతిని కార్యక్రమాలు కొనసాగించడానికి కృషిచెయ్యగలమని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి రేడియో ప్రసంగంలో హామీ యివ్వగలిగిన ఆయనే సకాలంలో ఇదమిద్ధమైన సముచితమైన చర్య తీసుకొన్నారని ఈ వర్గాలు పేర్కొన్నవి.

పండిత
టి. గోపాలాచార్యులవారి
శ్రీ జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

బందరురేవు అధికారి తొలగింపు

బందరు, అక్టోబరు 31: బందరురేవు అధికారి శ్రీ ఎ యస్. జి. డ్రీన్‌ను తాత్కాలికంగా ఉద్యోగంనుండి తొలగిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చాయి. ఈ అధికారిపైన తీవ్ర ఆరోపణలు వున్నాయని రాష్ట్రరేవుల అధికారి శ్రీ ఎట్టి ఈరేవు అధికారిగా వ్యవహరిస్తారు.

ప్రస్తుత ప్రణాళికకు 11 కోట్లు తరుగు

ఇటీవలి కొత్త పన్నులు, బకాయిల వసూళ్ళద్వారా భర్తీ కావచ్చని ముఖ్యమంత్రి ధైర్యం

హైదరాబాదు, అక్టోబరు 31: తృతీయ ప్రణాళిక వథకాల అమలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సేకరించిన వలసిన అదనపు ద్రవ్యంలో దాదాపు 11 కోట్లు తరుగు ఉండవచ్చని ఇవాళ అధికారరీత్యా వెల్లడి అయింది.

"తృతీయప్రణాళిక కాలంలో అదనంగా 53 కోట్లు సేకరించగలమని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి వాగ్దానం చేసింది. కాని ప్రస్తుత అంచనాలను సూచనలనుబట్టి ప్రణాళిక అంతంనాటికి అదనంగా 42 కోట్లకుమించి సేకరించ గలిగేట్లులేదు. పోతే తరుగుఎట్లా భర్తీ చేయాలన్నది ఇంకా ప్రభుత్వం ఆలోచించలేదు" అని ప్రణాళికశాఖ మంత్రి శ్రీ చెన్నారెడ్డి అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి మాత్రం ఈ తరుగు భర్తీ చేయగలమన్న ధైర్యంతోనే అన్నారు. ఇవాళ పత్రికాప్రతినిధులు ముఖ్యమంత్రిని కలుసుకొగా, ఆయాశాఖలు అదనపు ఆదాయాధారాలను గురించి తక్కువగా అంచనా వేస్తున్నవని తన అభిప్రాయమైనట్లుగా చెప్పారు. అదనపు భూమిశిస్తు, వాణిజ్య పన్నులు, మోటారుబండ్లపన్ను, నీరా వేలం ఈ మొదలైనవాటివ్వారా ప్రస్తుత ప్రభుత్వ శాఖల అంచనాకంటే ఎక్కువ ఆదాయం రాలేదని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

"దీనికి తోడు ప్రభుత్వానికి ఎంతో డబ్బు బకాయిపడింది. ప్రజలనుండి వసూలు కాకుండా బకాయిపడిన తక్కువ బుణాలు, తదితర బుణాలు మొత్తం 15 కోట్లదాకా ఉంది. పథకాలపరిధిలో ఈ బకాయిల వసూళ్లకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతీసుకుని ఇందు ప్రత్యేకం అదనపు సిబ్బందిని నియమిస్తుంది. కనీసం బకాయిలో సగమైనా ఇలా వసూలు కావచ్చని అనుకుంటున్నాను. ఇవన్నీ దృష్టిలో పెట్టుకునిచూస్తే తృతీయ ప్రణాళికకాలంలో అదనంగా సేకరించవలసిన 53 కోట్లు సేకరించగలమనే నా ధైర్యం. ఏపరిస్థితుల్లోనూ రాష్ట్రప్రణాళికను 305 కోట్లకు తగ్గించేది లేదు". అని ముఖ్యమంత్రి చెప్పారు.

ఫ్రాన్సుచే 'డ్రాగాన్' రాకెట్ ప్రయోగం

పారిస్, అక్టోబరు 31: నిన్న 'డ్రాగన్' అనే ఒక రాకెట్‌ను ఆకాశంలో 500 కిలోమీటర్లదూరం పంపింది.

ఈ ప్రయోగం సహారాలో జరిగింది. ఈ రాకెట్ నిటారుగా పైకిపోయి వాతావరణం వెలుపలిభాగంలో పరిశోధన జరపటానికి వీలుగా నిర్మించిబడింది.

శ్రీకాకుళంజిల్లాలో 7 వేల ఎకరాల పైరు ముంపు

హర్తిశిస్తు రెమిషన్‌కు ప్రభుత్వానికి శ్రీ లచ్చన్న విజ్ఞప్తి

సోంపేట, అక్టోబర్ 31: "ఇటీవలి వరదలవల్ల శ్రీకాకుళంజిల్లా ఇచ్ఛాపురం, సోంపేట తాలూకాలలో పైర్లకు, ఇరిగేషన్ వనర్లకు తీవ్రనష్టము సంభవించినది. ఇళ్లు, రోడ్లు బాగా దెబ్బతిన్నాయి. ఇచ్ఛాపురం తాలూకాలో 4 వేల ఎకరాల పైర్లు, సోంపేట తాలూకాలో 3 వేల ఎకరాల పైర్లు నీటముసిగిపోయాయి. రెండు తాలూకాలలోను సువిశాల ప్రాంతాలలో ఇసుక మేటవేసుకపోయిందికూడా" అని ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ జి. లచ్చన్న (ఎం. ఎల్. ఏ.) ప్రకటించారు.

శ్రీ లచ్చన్న పై రెండు తాలూకాలలో వరదలకు గురయిన ప్రాంతాలలో పర్యటించి వచ్చారు.

వరదలకు గురయిన భూముల విషయములో రెవిన్యూ రెమిషన్‌ను వెంటనే ప్రకటించాలనీ, ఇరిగేషన్ వనర్లకు వడిన గండ్లను పూడ్చే మరమ్మతులు వెంటనే చేపట్టవలసిందిగా శ్రీ లచ్చన్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ జి. లచ్చన్న తమ ప్రకటనలో ఇలా పేర్కొన్నారు: ఇచ్ఛాపురం తాలూకాలో 200 ఎకరాలలోను, సోంపేట తాలూకాలో 200 ఎకరాలలోను ఇసుక మేటవేసుకపోయింది. ఒక్క మందస బ్లాకులోనే పేద వాళ్ళవి 100 ఇండ్లు కూలిపోయాయి.

గోవిందపురంలో ప్రజలు ఇంకే దారీలేక చెట్లెక్కి ప్రాణాలు దక్కించుకున్నారు. ఇదర గ్రామాలలోని స్త్రీలను, పిల్లలను సురక్షిత ప్రాంతాలకు చేర్చడము జరిగినది.

వెంటనే ఇరిగేషన్ వనర్లకు మరమ్మతు పనులు చేపట్టకపోతే మిగిలివున్న పైర్లు కూడా తీవ్రంగా దెబ్బతింటాయి. ఫలితంగా మరింత నష్టము సంభవిస్తుంది. గనుక వరద నీట మునిగిపోయిన, ఇసుక మేట వేసుకపోయిన పంటపొలాలను తనిఖీ చేసేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించవలసిందిగాను, పూర్తి రెమిషన్‌ను ప్రకటించవలసిందిగాను, వరదబాధితులందరికీ పరిహారాన్ని యివ్వవలసిందిగాను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

జిల్లా అధికారులకు అవసరమైన నిధులను సమకూర్చి, ఇరిగేషన్ వనర్లకు వడిన గండ్లను పూడ్చే మరమ్మతు పనులను చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను."

నాల్గవ ప్రణాళిక స్వరూపం

మంత్రులతో ముఖ్యమంత్రి చర్చలు

హైదరాబాద్, అక్టోబర్ 31: ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు నాల్గవ ప్రణాళికా వథకాలగూర్చి ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ప్రణాళికల మంత్రి డాక్టరు యం. చెన్నారెడ్డి, వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డితో సమాలోచన చేశారు.

ముఖ్యమంత్రి నవంబరు 8, 9 తేదీలలో ఢిల్లీలో జరిగే జాతీయాభివృద్ధి మండలి సమావేశములో పాల్గొంటారు. రాష్ట్రప్రభుత్వము నాల్గవ ప్రణాళికలో రు 405 కోట్ల పెట్టుబడిని ప్రతిపాదించింది.

రాష్ట్రప్రణాళికా సలహాసంఘం నవంబరు 21 న సమావేశమై నాల్గవ ప్రణాళిక ముసాయిదా ప్రతిపాదనలను పరిశీలిస్తారు.

తాత్కాలిక మేస్త్రీల కోర్కెలు

ఛీఫ్ ఇంజినీరుకు నిరాహారదీక్ష నోటీసు

హైదరాబాద్, అక్టోబరు 30: నవంబరు 18 నుంచి తమ కోర్కెలను వెంటేరుకొనుటకుగాను 24 గంటలు నిరాహారదీక్ష సాగించనున్నట్లు తాత్కాలిక మేస్త్రీలు పి డబ్ల్యు. డి. ఛీఫ్ ఇంజినీరుకు తెలియజేశారు.

రైల్వేలు, మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీసులలోవలెనే స్త్రీయంచేసే పథకాన్నిఅనుసరించాలని తాత్కాలిక మేస్త్రీలనిగాక తమని 'సర్క్యు ఇన్‌స్పెక్టర్లు' అని పిలవాలని కేంద్ర కార్యాలయానికి 5 మైళ్లకు మించి వున్నప్పుడు రు10లు ప్రయాణభత్యం చెల్లించాలని తాత్కాలిక మేస్త్రీలు కోరుతున్నారు,



అరిగిపోయిన టైరును ఎక్స్‌రేలో పరిశీలింపగలిగితే...

మీరు అరిగిపోయిన టైరును ఎక్స్‌రేలో పరిశీలింపగలిగితే దాంట్లో గుచ్చుకొన్న మేకులు, గుజ్జుపు నాడాలు, చిన్న చిన్న రాళ్లు, గాజు ముక్కలు మొదలైన వాటినిచూసి మీరు భయపడిపోతారు. ఈ ముక్కలు లోపల కేసింగుకు గుచ్చుకొని దాని బలాన్ని చెడగొడతాయి. టివియస్‌లో ఈ చిన్న చిన్న నలుసులనుకూడా తెలుసుకొడానికి జాగ్రత్తగా పరిశీలన చేస్తారు. తరువాత కేసింగ్‌ను బలపరచడానికి ఈ దెబ్బలను నైపుణ్యంగా రిపేరి చేస్తారు. ఆతరువాత టైరుమీద కామెల్‌బాక్‌బ్రెడ్ రబ్బర్ గట్టిగా పూస్తారు.

అందుచేతే టివియస్ రిట్రెడ్ చేసిన టైరు కొత్త టైరులాగే మైలేజీ వస్తుంది. అదిగాకుండా దానిని తిరుగా తిరుగా రిట్రెడ్ చేయగలుగుతున్నారు. మొత్తంమీద టైరు అదనపు మైళ్ళు వస్తుంది ఇంకా రూపాయికి టైరు మైళ్ళు అధికంగా వస్తాయి.

టివియస్ రిట్రెడ్‌లు వదరన్ రోడవేస్‌వారు సాలిపా జరిగే 3.2 కోట్ల బస్ లారీ మైళ్ళమీద పరీక్ష చేయబడి విజయవంతం చేయబడ్డాయి...

టివియస్ భారతదేశంలో రిట్రెడ్‌చేసే పెద్ద సంస్థ

సుందరమ్ ఇండస్ట్రీస్
ప్రైవేట్ లిమిటెడ్ (టివియస్ సంస్థ)
మదురై - మద్రాసు - కోయంబత్తూరు - బెంగుళూరు - తిరువల్వేరి

1949 లో కంటే ఇప్పటి వరదలవల్ల నష్టం ఎక్కువ

రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రకటన: నష్టపడిన రైతులందరికీ సహాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, అక్టోబర్ 31:- "ఇటీవలివరదలు 1949, 1958 సంవత్సరాలలో వచ్చిన వరదలకంటే పెద్దగా వచ్చాయి. అస్తిపాస్తుల నష్టముకూడా అప్పటికంటే ఇప్పుడే ఎక్కువని అధికారులు తెలియజేసిన వివరాలనుబట్టి తెలుస్తున్నది" అని రెవిన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నిన్న ఇక్కడ చెప్పారు.

ఆయన ఇంకా యిలా అన్నారు: వరదబాధితులకు సహాయం చేసేందుకు వీలుగా ఎంతవరకు నష్టము సంభవించినదీ ఖచ్చితంగా మదింపువేసేందుకు వెంటనే అజ్మాయిషీ పనిని ప్రారంభించాల్సి వుంది. వరదలవల్ల దెబ్బతిన్న రైతులకు, రు 20 లోపు శిస్తుచెల్లించే వారికికూడా సహాయాన్ని అందజేయాలని భావిస్తున్నాను."

రెవిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి వెంట కలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం, తదితర స్థానికాధికారులు వున్నారు. మంత్రిగారు ఇక్కడనుండి కేసరపల్లికి వెళ్లతూ దోవలో గన్నవరం సమితి గ్రామాలను కొన్నింటిని సందర్శించారు. బుడమేరు వరదలవల్ల కేసరపల్లి పెద్దగా దెబ్బతిన్నది. 1500 ఎకరాల పరిధైరు మెరపపంట పూర్తిగా దెబ్బతిన్నదనీ కేసరపల్లి రైతులు మంత్రికి తెలియజేశారు. కేసరపల్లికి రెండు మైళ్ల లోని గుడవల్లి గ్రామంలో, వరదలవల్ల అన్ని పంటలు నష్టమైనవని మంత్రికి రైతులు తెప్పుకుదారు. బుడమేరుకు షట్టర్లు ఏర్పాటు చేయించవలసిందిగా మంత్రికి విజ్ఞప్తి చేశారు.

మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి కేసరపల్లి వరకుగల గ్రామాలను మోటారులాంచీలోవెళ్ళి సందర్శించారు. రోడ్డుమార్గాన విజయవాడకు తిరిగివస్తూ రోడ్ల దుస్థితిని గమనించారు. మొత్తంమీద రోడ్లను సక్రమస్థితిలో వుంచడానికి అత్యంతశ్రద్ధ వహించడము అవసరమనీ, అలా చేయడమువల్ల ఇలాంటి విపత్కర పరిస్థితులలో ప్రజల ఇబ్బందులు చాలవరకు తీరుతవనీ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు.

గుడివాడ, కైకలూరు తాలూకాలలో ఉప్పాటేరు, కొల్లేరు వరద్వువల్ల మునిగిపోయిన ప్రాంతాలను మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి నేడు సందర్శిస్తారు.

Printed and published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad: 42703



జీవితములో ఇప్పుడు ఇతనికి ఎన్నో సదవకాశములు వున్నవి

ఇతని కింకా ప్రపంచము క్రొత్తగాను, ఆహ్లాదకరముగాను కనిపిస్తుంది. కొన్ని కొన్ని చోటు ఇంకా వింత కొందుతాయి. నిది ఒద్దున శేసు ఆటలాడుతూ వుంటే, ఏదక గూడ్లను కదుపుతూ వుంటే, అప్పుడే పుట్టిన ఆవు దూడను చూస్తూంటేనూ మూర్చుటగా మురిపించే యువ్వవముల్ ఇతనికి ఎంతో ఆనందము కలుగుతుంది. ఈ ఏళ్లవాడే కొంత కాలానికి తండ్రి ఆరుగు దారలలో పశుపాలనచేస్తూ పొలములలో వ్యవసాయము చేస్తారు...జీవితములో ఇప్పుడు ఇతనికి ఎన్నో సదవకాశములు వున్నవి

సయానమిడ్ అనేకమైన వాటిలో సహాయపడును...

ఇతనిని ఆరోగ్యముగాను శక్తివంతముగాను వుంచుటలో - సయానమిడ్‌వారి లెడర్లీ లేబరేటరీస్ డివిజన్‌యొక్క ఫార్మస్యూటికల్ ప్లాంట్ నుంచి వివిధ రకములగు అత్యవసరమైన ఆధునిక మందులు తయారై వెలువడు చున్నవి. యాంటిబయోటిక్స్ పెర్మెంటేషన్ ప్లాంట్‌లో ఆర్థోమైసిన్®, ఫ్లోరోమైసిన్® మరియు లెడర్‌మైసిన్® మొదలగు ప్రాణములను నిలబెట్టే యాంటిబయోటిక్స్ తయారై నిరంతరము వెలువడుచుండును.

పశువుల ఆరోగ్యమును కాపాడుటలో .... యాంటిబయోటిక్స్ పెర్మెంటేషన్ ప్లాంట్‌లో తయారుకాబడిన అరోఫాక్స్® లేదా అరోఫాక్స్ చాల కాలము వాడిచూడబడినది. ఆహారములో అత్యవసరమైన అనుపానముగా జంతు సంరక్షణకు చాల ఎక్కువగా వాడబడుచున్నది. ఇంకా ఎన్నో ముఖ్యమైన పుష్టత్తులను జంతు ఆరోగ్య సంరక్షణార్థము, సయానమిడ్‌వారు అందజేస్తారు.

ఇతని పంటలను సంరక్షించుటలో...సయానమిడ్ ఎగ్రికల్చరల్ డివిజన్‌యొక్క ప్లాంట్‌లో మలాతయాన్® తయారగుచున్నది—పెరుగుతూన్న పంటలకు, నిలవచేసిన ధాన్యమునకు హాని కలుగకుండ కాపాడే ఒక సురక్షితమైన మంచి క్రిమి సంహారిణి.

అనేక విధములుగా, ఇతను జీవితములో ఎక్కువ ఆనందమును పొందుటకు, సయానమిడ్ సహాయపడును. ఇక ముందు వచ్చు సంవత్సరములో దేశాభ్యుదయమునకై, విస్తారమై మరియు ఎంతో సార్థకమగు తన కృషిని సయానమిడ్ చేస్తూ వుండును....

Lederle CYANAMID

సయానమిడ్ ఇండియా లిమిటెడ్
లెడర్లీ లేబరేటరీస్ డివిజన్—ఎగ్రికల్చరల్ డివిజన్
16 క్వీన్స్ రోడ్, బొంబాయి 1.